# మన జనప్రగతి

తెలుగు దినపత్రిక

నిజం మా ధర్మం | వార్త మా వంతు | అభివృద్ధి మా లక్ష్యం

సంపుటి : 6 సంచిక : 143 పేజీలు : 8 వెల : రూ.2/- శుక్రవారం 19 జూన్ 2026 వైఎస్సార్ కడప

Circulated by Kadapa, Ananthapur, Chittor, Vishakapatanam, Srikakulam, Elluru, Thirupathi, Ongole, Vijayawada, SPSR Nellore, Prakasham, Guntur, Kurnool


## ఆధార్ కార్డు ఐడెంటిటీకి మాత్రమే పరిమితం చేయాలి

- పౌరసత్వం, నివాస ధృవీకరణ తదితరాలకు వాడరాదు
- పిటిషన్‌పై సుప్రీం విచారణ



**న్యూఢిల్లీ, మన జనప్రగతి జూన్ 18:** ఆధార్ కార్డు వినియోగంపై కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలకు సుప్రీంకోర్టు కీలక ఆదేశాలు జారీచేసింది ఆధార్ కార్డులను పౌరసత్వం, నివాసం, అడ్రస్ ధృవీకరణకు ప్రూఫ్ గా వాడుతున్నారని, ఇది కేవలం ఐడెంటిటీ వెరిఫికేషన్‌కు మాత్రమే పరిమితం చేయాలని దాఖలైన పిటిషన్ ను విచారణకు చేపట్టిన సుప్రీంకోర్టు.. కేంద్ర రాష్ట్ర ప్రభు త్వాలు వెంటను స్పందించాలని సుప్రీంకోర్టు కోరింది. చీఫ్ జస్టిస్ సూర్యకాంత్, జస్టిస్ వి.మో హనలతో కూడిన ధర్మాసనం, న్యాయవాది అశ్వినీ కుమార్ ఉపాధ్యాయ్ పిటిషన్‌ను మిగతా2లో...

## హైదరాబాద్‌లో జనసేన కార్యాలయం

- నేడు ప్రారంభించనున్న పవన్ కళ్యాణ్




**హైదరాబాద్,మన జనప్రగతి జూన్ 18:** నగరంలో జనసేన తెలంగాణ పార్టీ కార్యాలయాన్ని ఆ పార్టీ అధ్యక్షుడు, ఏపీ డిప్యూటీ సీఎం పవన్ కల్యాణ్ ప్రారంభించనున్నారు. శుక్రవారం మధ్యాహ్నం 12.00 గంటలకు మల్కం చెరువు సమీపంలోని పార్టీ నూతన కార్యాలయాన్ని ఆయన ప్రారంభిస్తారు. ఈ నూతన కార్యాలయంతో తెలంగాణలో పార్టీ విస్తరణకు పవన్ కల్యాణ్ శ్రీకారం చుట్టనున్నారని మిగతా2లో...



## ప్రైవేట్ స్కూల్ ఫీజులను డిస్‌ప్లే చేయాలి

- పబ్లిక్ డొమైన్‌లో తప్పనిసరి ప్రదర్శించాలి
- అనాథ పిల్లలకు కూడా తల్లికి వందనం అమలు
- విద్యాశాఖ అధికారలుతో సమీక్షలో మంత్రి లోకేశ్

**అమరావతి,మన జనప్రగతి జూన్ 18:** ప్రైవేట్, అన్ ఎయిడెడ్ స్కూళ్ల అనుమతుల్లో అనవసర నిబంధనలు తొలగించాలని విద్యా,ఐటి శాఖల మంత్రి నారా లోకేశ్ సూచించారు. ప్రైవేట్ స్కూళ్ల ఫీజులను బోర్డులపై, పబ్లిక్ డొమైన్‌లో తప్పనిసరిగా ప్రదర్శించాలని స్పష్టం చేశారు. అనాథ పిల్లలకు కూడా 'తల్లికి వందనం' పథకం ప్రయోజనాలు అందించాలని ఆదేశాలు జారీ చేశారు. గార్డియన్లు లేని పిల్లలకు జిల్లా కలెక్టర్ ద్వారా నిధుల పంపిణీపై దృష్టి సారించాలన్నారు. అనాథ పిల్లల బ్యాంక్ ఖాతాల్లో నేరుగా నిధులు జమ చేసే విధానంపై

మిగతా2లో...

# ఆక్వా ఫీడ్ ధరలు తగ్గించాలి

- కిలో ధర 4 వరకు తగ్గించిన వ్యాపారులు ● సిఎంతో ఆక్వా ఫీడ్ వ్యాపారుల భేటీ
- ఆక్వా, టొబాకో, మామిడి రైతుల సమస్యలపై చంద్రబాబు సమీక్ష



**అమరావతి,మన జనప్రగతి జూన్ 18:** ఆక్వా ఫీడ్ ధర తగ్గించాలని తయారీదారులను సీఎం చంద్రబాబు నాయుడు కోరడంతో వారు సానుకూలంగా స్పందించారు. దీంతో ఆక్వా రైతులు హర్షం వ్యక్తం చేశారు. ముఖ్యమంత్రి నిర్దేశిరచడంతో ఆక్వా ఫీడ్ ధర కేజీకి రూ.4 తగ్గించేందుకు తయారీదారులు అంగీకరించారు. దీంతో కేజీ ప్రస్తుతం రూ.112 నుంచి రూ.108కి ఫీడ్ ధరలు తగ్గనున్నాయి. ఆక్వా, టొబాకో, మామిడి రైతుల సమస్యలపై గురువారం అమరావతిలో ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు సమీక్ష నిర్వహించారు. ఈ సందర్భంగా ఆక్వా రైతులతోపాటు ఫీడ్ తయారీదారులతో ఆయన సమావేశమయ్యారు. ధరల స్థిరీకరణలో భాగంగా ఆక్వా రైతులు, తయారీదారులతో కమిటీ వేయాలని ఉన్నతాధికారులను ఆయన ఆదేశించారు. 20 రోజుల్లో మిగతా2లో...

## 20న అన్నదాత సుఖీభవ నిధులు విడుదల


- కేంద్ర సాయంతో కలిపి రూ.12వేలు జమ
- లింగంగుంట్లలో సీఎం చంద్రబాబు ప్రారంభం
- వ్యవసాయ శాఖ మంత్రి అచ్చెన్నాయుడు వెల్లడి



2లో

## పేదలందరికీ ఇళ్లు అందించడమే లక్ష్యం

- ఇప్పటికే 15.54 లక్షల ఇళ్ల మంజూరు
- మంత్రి కొలుసు పార్థసారథి వెల్లడి



**అమరావతి,మన జనప్రగతి జూన్ 18:** కూటమి ప్రభుత్వం పేదలందరికీ ఇళ్లు అందించడమే లక్ష్యంగా పనిచేస్తోందని మంత్రి కొలుసు పార్థసారథి స్పష్టం చేశారు. కూటమి ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన తర్వాత ఇప్పటివరకు 15.54 లక్షల ఇళ్లను మంజూరు చేసినట్లు మంత్రి తెలిపారు.సీఎం చంద్రబాబు ఎప్పుడూ పేదల గృహ నిర్మాణానికి ప్రాధాన్యం ఇచ్చారని తెలిపారు. అదే విధానాన్ని ఇప్పుడు మరింత వేగంగా అమలు మిగతా2లో...

## అబద్దాలు చెప్పడం, మోసాలు చేయడం అలవాటే..

- అభివృద్ధిని అడ్డుకోవడమే జగన్ పార్టీ పని ● మండిపడ్డ మంత్రి గొట్టిపాటి



**ఒంగోలు,మన జనప్రగతి జూన్ 18:** మోసం చేయడం, అబద్దాలు చెప్పడం జగన్ రెడ్డి పార్టీకే సొంతమని రాష్ట్ర విద్యుత్ శాఖ మంత్రి గొట్టిపాటి రవికుమార్ అన్నారు. ప్రకాశం జిల్లాలో గురువారం మంత్రి గొట్టిపాటి రవికుమార్ మాట్లాడుతూ.. 'నమ్మకం, అభివృద్ధి, సంక్షేమంతో కూటమి ప్రభుత్వం ముందుకు వెళ్తోంది. ఇచ్చిన హామీలతోపాటు అభివృద్ధి చేసి చూపించడంతో కూటమిపై ప్రజల్లో నమ్మకం ఏర్పడింది. పెన్షన్ల కోసం రూ.33 వేల కోట్ల ఖర్చు పెడుతున్నాం. విద్య కోసం రూ.10 వేల కోట్లు వెచ్చిస్తున్నాం. ఇచ్చిన మాట ప్రకారం 16 వేల ఉపాధ్యాయ పోస్టులు భర్తీ చేశాం' అని అన్నారు. వైసీపీకి ఒక్క ఓటు మిగతా2లో...



## చంద్రబాబు దుర్మార్గమైన పాలనకు త్వరలో ముగింపు : వైఎస్ జగన్

**అమరావతి,మన జనప్రగతి జూన్ 18:** ఏపీలో అన్యాయమైన పాలనను ప్రజలు భరిస్తున్నారని వైసీపీ అధినేత, మాజీ సీఎం వైఎస్ జగన్ మోహన్‌రెడ్డి అన్నారు. త్వరలోనే చంద్రబాబు దుర్మార్గమైన పాలనకు ముగింపు పడుతుందని జోస్యం చెప్పారు. గురువారం వైసీపీ కేంద్ర కార్యాలయం తాడేపల్లిలో రంపచోడవరం నియోజకవర్గ నాయకులు, కార్యకర్తలతో నిర్వహించిన సమావేశంలో ఆయన మాట్లాడారు.రెండేళ్ల కూటమి పాలనలో అన్ని విధ్వంసమే కొనసాగుతుందని విమర్శించారు. ఎన్నికలకు ముందు ఇచ్చిన హామీలను నెరవేర్చకుండా రాష్ట్ర ప్రజలను మోసం చేస్తున్నారని

మిగతా2లో...

## కొత్త డార్క్ వెబ్‌గా టెలిగ్రామ్ యాప్

- నేరగాళ్లకు అడ్డాగా మారిన మెసేజింగ్ ప్లాట్‌ఫామ్ ● కేంద్రప్రభుత్వం సంచలన ఆరోపణలు ● ఢిల్లీ హైకోర్టుకు నివేదిక సమర్పణ




**న్యూఢిల్లీ,మన జనప్రగతి జూన్ 18:** మెసేజింగ్ ప్లాట్‌ఫామ్ టెలిగ్రామ్‌పై కేంద్రం సంచలన ఆరోపణలు చేసింది. ఈ యాప్‌ను 'కొత్త డార్క్ వెబ్'గా పేర్కొన్న కేంద్రం.. ఇది నేరగాళ్లకు అడ్డగా మారిందని ఆరోపించింది. సైబర్ నేరగాళ్లు, అతివాదులు, డ్రగ్ ముఠా సభ్యులు చట్టం నుంచి తప్పించుకునేందుకు ఈ యాప్ ను ఎక్కువగా వినియోగిస్తున్నారని దుయ్యబట్టింది. ఈ మేరకు దిల్లీ హైకోర్టుకు అఫిడవిట్ సమర్పించింది. నీట్ రీఎగ్జామ్ నేపథ్యంలో దేశంలో టెలిగ్రామ్ వినియోగంపై కేంద్రం ఇటీవల తాత్కాలిక నిషేధం విధించిన సంగతి తెలిసిందే. దీన్ని సవాల్ చేస్తూ మెసేజింగ్ ప్లాట్‌ఫామ్ దిల్లీ హైకోర్టును ఆశ్రయించింది. ఈ కేసు విచారణలో భాగంగా కేంద్రం గురువారం అఫిడవిట్ దాఖలు చేసింది. నీట్ యూజీ పరీక్ష పేపర్ లీకేజీ వ్యవహారం దేశవ్యాప్తంగా దుమారం లేపిన నేపథ్యంలో.. జూన్ 21న రీటెస్ట్ నిర్వహిస్తున్న విషయం తెలిసిందే. అయితే, ఈ పరీక్షకు మిగతా2లో...

## ఎపి మద్యం కుంభకోణం కేసు

- మాజీ మంత్రి కారుమూరి కుమారుడు సునీల్ అరెస్ట్
- 14 రోజుల రిమాండ్ విధింపు..చంచల్‌గూడకు తరలింపు



**హైదరాబాద్,మన జనప్రగతి జూన్ 18:** ఏపీలో వైకాపా హయాంలో జరిగిన మద్యం రవాణా కుంభకోణంలో అరెస్టయిన మాజీ మంత్రి కారుమూరి నాగేశ్వరరావు కుమారుడు సునీల్‌కు నాంపల్లి కోర్టు రిమాండ్ విధించింది.

మిగతా2లో...

# 20న అన్నదాత సుఖీభవ నిధులు విడుదల

**అమరావతి, మన జనప్రగతి జూన్ 18:** అన్నదాత సుఖీభవ మొదటి దశ నిధులను ఈనెల 20వ తేదీన విడుదల చేస్తామని ఆంధ్రప్రదేశ్ వ్యవసాయ శాఖ మంత్రి కింజరాపు అచ్చెన్నాయుడు ప్రకటించారు. 45.5 లక్షల మంది రైతులకు కేంద్ర సాయంతో కలిపి రూ.12వేలు జమ చేస్తామని స్పష్టం చేశారు. పల్నాడు జిల్లా చిలకలూరిపేట నియోజకవర్గం లింగంగుంట్లలో సీఎం చంద్రబాబు అన్నదాత సుఖీభవను లాంఛనంగా ప్రారంభిస్తారని తెలిపారు. పొగాకు రైతుల సమస్యలపై మంత్రులు అచ్చెన్నాయుడు, గొట్టిపాటి రవి, డోలా శ్రీ బాలవీరాంజనేయ స్వామి, ఎమ్మెల్యేలు దామచర్ల జనార్దన్, ఉగ్ర నరసింహారెడ్డిలతో గురువారం సమావేశం నిర్వహించారు. మంత్రి అచ్చెన్నాయుడు మీడియాతో మాట్లాడారు. ఆక్వా, పొగాకు, మామిడి రైతులు నష్టపోకుండా ముఖ్యమంత్రి చంద్రబాబు కీలక నిర్ణయాలు తీసుకున్నారని వ్యాఖ్యానించారు. పొగాకు ధర రూ.200 తగ్గకుండా కొనుగోళ్లు జరగాలని సీఎం ఆదేశించారని పేర్కొన్నారు. తోతాపురి మామిడికి కేజీకి రూ.4 ప్రభుత్వం చెల్లించాలని నిర్ణయించారని మంత్రి అచ్చెన్నాయుడు తెలిపారు. 28కంపెనీలు పొగాకు బోర్డు వేలంలో పాల్గొనాలని సీఎం ఆదేశించారని అన్నారు. ఇకపై ఆక్వా ఫీడ్ ధరలు పెరగాలంటే కమిటీ ద్వారానే నిర్ణయం జరుగుతుందని స్పష్టం చేశారు. రైతులు, ఫీడ్ ఉత్పత్తిదారులు, ప్రభుత్వ భాగస్వామ్యంతో ఏర్పడే కమిటీ ధరలు సమీక్షించి నిర్ణయిస్తుందని వివరించారు. పొగాకు రైతులు గత ఏడాది కంటే ఎక్కువ వర్జీనియా రకం సాగు చేయటంతో ధరలపై ప్రభావం చూపిందని అన్నారు. పశ్చిమాసియా యుద్ధ ప్రభావంతో కూడా పొగాకు ధరలు పడిపోయాయని చెప్పుకొచ్చారు. సీఎం చొరవతో 28రకాల పొగాకు కంపెనీలతో చర్చించామని తెలిపారు. పొగాకు బోర్డు వేలంలో కాకుండా దొంగచాటుగా కొనుగోళ్లు జరిపితే క్రిమినల్ చర్యలు తీసుకోవాలని సీఎం ఆదేశించారని మంత్రి అచ్చెన్నాయుడు అన్నారు. ఢిల్లీ కూడా వెళ్లి పొగాకు రైతులు నష్టపోకుండా కేంద్రపెద్దలను కూడా కలుస్తామని వెల్లడించారు. తోతాపురి మామిడి రైతులకు గత ఏడాదిలానే టన్నుకు రూ.4వేలు చెల్లిస్తామని అన్నారు. ఆక్వా రైతులపై ఉద్యమ కార్యాచరణ అనటానికి వైసీపీ నేతలకి సిగ్గుండాలని ఎద్దేవా చేశారు. సాయికృష్ణ ఘటనను రాజకీయం చేయటం గొడ్డలి పార్టీకే చెల్లిందని మండిపడ్డారు. గొడ్డలి పార్టీ మళ్లీ అధికారంలోకి రాదని జగన్ కుల, మతాల మధ్య తగాదాలు పెట్టాలని చూస్తున్నారని మంత్రి అచ్చెన్నాయుడు తీవ్ర ఆగ్రహం వ్యక్తం చేశారు. పొగాకు బోర్డు వేలంలో అన్ని కొనుగోళ్లు జరిగేలా చర్యలు తీసుకుంటున్నామని ఏపీ మంత్రి గొట్టిపాటి రవికుమార్ తెలిపారు. పొగాకు ధరలు తగ్గకుండా జాగ్రత్తలు తీసుకుంటామని అన్నారు. అధిక ఉత్పత్తిని సాకు చూపి ధరలు తగ్గించే చర్యలు చేపట్టడం తగదని అన్నారు. వచ్చే ఏడాది ఎంతమేర పంట వేయాలనేది ముందుగానే చర్చించి నిర్ణయం తీసుకుంటామని తెలిపారు. వ్యాపారస్తులు ఎట్టిపరిస్థితుల్లోనూ రైతుల వద్ద ఉన్న పొగాకుని కొనుగోలు చేయాల్సిందేనని స్పష్టం చేశారు.

# ప్రైవేట్ స్కూల్ ఫీజులను డిస్ప్లే చేయాలి

(మొదటి పేజీ తరువాయి)

ఆలోచన చేయాలన్నారు. ఇకపోతూ పీఎంశ్రీ నిధుల వినియోగంలో దేశంలోనే నంబర్-1గా ఆంధ్రప్రదేశ్ నిలిచిందని మంత్రి నారా లోకేశ్ తెలిపారు. పీఎంశ్రీ పథకంలో రాష్ట్రాన్ని అగ్రస్థానంలో నిలిపిన అధికారులకు అభినందనలు తెలియజేశారు. గురువారం విద్యాశాఖ అధికారులతో మంత్రి సమీక్ష నిర్వహించారు. రాష్ట్రవ్యాప్తంగా 844 స్మార్ట్ కిచెన్ల నిర్మాణానికి చర్యలు చేపట్టాలని ఆదేశించారు. సర్వేపల్లి రాధాకృష్ణ విద్యార్థి మిత్ర కిట్ల పంపిణీ వేగవంతం చేయాలన్నారు. మెగా పీటీఎం నాటికి విద్యార్థి మిత్ర కిట్ల పంపిణీని పూర్తి చేయడమే లక్ష్యమన్నారు. 430 కేజీబీవీల్లో 1.06 లక్షల మంది బాలికలకు బంక్ బెడ్స్ ఏర్పాటు చేయాలన్నారు. 53,180 బంక్ బెడ్స్ ఏర్పాటుకు తక్షణ చర్యలు చేపట్టాలని లోకేశ్ ఆదేశించారు. ఏపీ రెసిడెన్షియల్ స్కూల్స్, కాలేజీల్లో కూడా బంక్ బెడ్స్ ఏర్పాటు చేయాలని మంత్రి తెలిపారు.

ప్రభుత్వ జూనియర్ కళాశాలల్లో 2.03 లక్షల మంది విద్యార్థులకు కిట్ల పంపిణీ చేయాలన్నారు. తెలుగు అకాడమీ పుస్తకాలు త్వరలో ఆన్‌లైన్‌లో అందుబాటులోకి వస్తాయని లోకేశ్ వెల్లడించారు. అమెజాన్, ఫ్లిప్‌కార్ట్ ద్వారా తెలుగు అకాడమీ పుస్తకాల విక్రయాలకు చర్యలు తీసుకుంటు న్నట్లు తెలిపారు. విద్యార్థుల అభ్యసన సామర్థ్యాలు, హాజరు పెంపుపై ప్రత్యేక దృష్టి సారించాలన్నారు. కర్నూలు, అనంతపురం, మార్కాపురం, అల్లూరి, పోలవరం ప్రాంతాలపై ప్రత్యేక కార్యాచరణ రూపొందించాలని సూచించారు. రాష్ట్రవ్యాప్తంగా విద్యార్థుల హాజరు 95 శాతానికి తగ్గకుండా చర్యలు తీసుకోవాలని అన్నారు. మధ్యాహ్న భోజన పథకాన్ని నాణ్యతతో, పారదర్శకంగా అమలు చేయాలని అధికారులను ఆదేశించారు. మ్యాథ్స్, సైన్స్, తెలుగులో వెనుకబడిన విద్యార్థులకు ప్రత్యేక శిక్షణ ఇవ్వాలన్నారు. మాతృభాష తెలుగును విస్మరించొద్దని ఉపాధ్యాయులకు మంత్రి సూచనలు చేశారు. బ్రిడ్జ్ కోర్సు మెటీరియల్ సిద్ధం చేసి విద్యార్థులకు అందించాలని ఆదేశించారు. వెనుకబడిన విద్యార్థులకు అదనపు తరగతులు నిర్వహించాలని సూచించారు. హైస్కూల్ విద్యార్థులకు క్రోమ్ బుక్స్‌తో కంప్యూటర్ ల్యాబ్స్ ఏర్పాటు చేయాలని మంత్రి లోకేశ్ ఆదేశాలు జారీ చేశారు.

# ఆక్వా ఫీడ్ ధరలు తగ్గించాలి

(మొదటి పేజీ తరువాయి)

ఈ కమిటీ నివేదిక ఇవ్వాలని వారికి స్పష్టం చేశారు. అనంతరం ధరపై తుది నిర్ణయం తీసుకుంటామన్నారు. ఈ సమావేశంలో వ్యవసాయ శాఖ మంత్రి కె. అచ్చెన్నాయుడు, ఉన్నతాధికారులు, ఆక్వా రైతులతోపాటు ఫీడ్ తయారీదారులు పాల్గొన్నారు. ఆక్వా సాగుకు యూనిట్ విద్యుత్ రూ.1.50కే ఇవ్వడంపై ముఖ్యమంత్రికి రైతులు ధన్యవాదాలు తెలిపారు. గోదావరి జిల్లాలకే పరిమితమైన ఆక్వా సాగును శ్రీకాకుళం జిల్లా నుంచి నెల్లూరు జిల్లా వరకు తీర ప్రాంతం పొడవునా విస్తరించేలా చేసిన ఘనత సీఎం చంద్రబాబుకే దక్కుతోందని ఈ సందర్భంగా రైతులు తెలిపారు. గత ప్రభుత్వ హయాంలో ఫీడ్ ధరలు ఆరు సార్లు పెంచారని గుర్తు చేశారు. అయినా నాటి ప్రభుత్వం ధర తగ్గింపుపై చొరవ తీసుకోలేదని ఈ సందర్భంగా సీఎం చంద్రబాబు దృష్టికి ఆక్వా రైతులు తీసుకెళ్లారు. తాము ఎప్పుడూ కూటమి ప్రభుత్వానికి వ్యతిరేకంగా వ్యవహరించ లేదని.. ఇటీవల కొందరు రైతుల ముసుగులో రాజకీయం చేశారని సీఎంకు ఆక్వా రైతులు వివరించారు. 2019లో కేజీ ఫీడ్ ధర రూ.87.80 ఉంటే గత ప్రభుత్వం దిగిపోయే నాటికి అది రూ.107.80కి చేరిందని సీఎం చంద్రబాబుకు రైతులు తెలిపారు. కూటమి ప్రభుత్వం వచ్చిన వెంటనే ఫీడ్ ధర రూ.5.80 తగ్గించిందని రైతులు గుర్తు చేశారు. ఉత్పత్తి వ్యయం తగ్గించుకుని మరింత లాభాలు పొందేలా చర్యలు చేపట్టాలని రైతులకు సీఎం సూచించారు. లక్షలాది మంది ఆధారపడిన ఆక్వా రంగాన్ని పరిరక్షించే బాధ్యత కూటమి ప్రభుత్వానిదని ఈ సందర్భంగా రైతులకు సీఎం చంద్రబాబు స్పష్టం చేశారు. రైతులు పండించిన పంటలకు గిట్టుబాటు ధర కల్పించడంపై ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు దృష్టి సారించారు. గురువారం అమరావతిలోని సచివాలయంలో పొగాకు, మామిడి, ఆక్వా ధరలపై ఆయన ఉన్నతస్థాయి సమీక్ష నిర్వహించారు. పొగాకు మార్కెట్ పరిస్థితులపై, సంబంధిత రైతుల సమస్యలు, ధరల స్థిరీకరణపై చర్చించారు సీఎం. పొగాకు బోర్డు ప్రతినిధులతో సీఎం చంద్రబాబు కీలక సమావేశం నిర్వహించారు. మామిడి రైతుల సమస్యలు, మార్కెటింగ్ అవకాశాలపై సమీక్షించారు. మామిడి దిగుబడులు, ధరల పరిస్థితులపై ఈ సందర్భంగా ముఖ్యమంత్రికి ఉన్నతాధికారులు ఓ నివేదిక అందజేశారు. అదే విధంగా ఆక్వా రంగంలో ధరల హెచ్చుతగ్గులపైనా చర్చించారు సీఎం. రొయ్యలు, చేపల రైతుల సమస్యలపై ఈ సమీక్ష సమావేశంలో విస్తృతంగా చర్చించారు. రొయ్యల ఫీడ్ తయారీ సంస్థల ప్రతినిధులతోనూ ఆయన భేటీ అయ్యారు. ఆక్వా ప్రాసెసింగ్ యూనిట్లు, హ్యాచరీల ప్రతినిధులు కూడా ఈ సమావేశానికి హాజరయ్యారు. వ్యవసాయం, ఉద్యానవన, మత్స్యశాఖల ఉన్నతాధికారులతో ఈ సమన్వయ సమావేశం నిర్వహించారు. ఈ కార్యక్రమంలో రాష్ట్ర వ్యవసాయ శాఖ మంత్రి కె.అచ్చెన్నాయుడు పాల్గొన్నారు.

# కొత్త డార్క్ వెబ్‌గా టెలిగ్రామ్ యాప్

(మొదటి పేజీ తరువాయి)

సంబంధించిన కొన్ని ముఠాలు టెలిగ్రామ్ వేదికగా తప్పుడు ప్రచారం చేస్తున్నారని ఆరోపిస్తూ ఇటీవల దీనిపై కేంద్రం తాత్కాలిక నిషేధం విధించింది. ప్రశ్నపత్రాల లీకేజీ, తప్పుడు వార్తల వ్యాప్తిని నివారించేందుకు, మోసపూరిత నెట్‌వర్క్‌లను అరికట్టడానికి ఈ నిర్ణయం తీసుకున్నట్లు కేంద్రం తెలిపింది. జూన్ 22 వరకు ఈ ఆంక్షలు అమల్లో ఉంటాయని వెల్లడించింది. ఈ సందర్భంగా క్రిమినల్ నెట్‌వర్క్‌లు, అతివాద ముఠాలు, సైబర్ నేరగాళ్లు ఈ యాప్‌ను దుర్వినియోగం చేస్తున్న తీరును కేంద్రం అందులో వివరించింది. గోప్యతకు సంబంధించి టెలిగ్రామ్‌లో ఉన్న అధునాతన ఫీచర్లు క్రిమినల్ నెట్‌వర్క్‌లను ఎక్కువగా ఆకర్షిస్తున్నాయని పేర్కొంది. ఇందులోని ప్రైవసీ సెట్టింగ్‌లతో యూజర్లు తమ టెలిగ్రామ్ ఐడీలు, ఫోన్ నంబర్లు వంటి గుర్తింపు వివరాలను దాచిపెట్టేందుకు వీలు లభిస్తోంది. దీనివల్ల అసలు వ్యక్తులు ఎవరో గుర్తించడం దర్యాప్తు అధికారులకు కష్టంగా మారుతోంది. ఈ ఫీచర్ల వల్లే నేరగాళ్లు ఈ యాప్‌ను దుర్వినియోగం చేసి మాదకద్రవ్యాల అక్రమ రవాణా, దోపిడీ, ఉగ్రదాడులు, మోసాలు వంటి చట్ట వ్యతిరేక కార్యకలాపాలకు పాల్పడుతున్నారు. ఇది కొత్త డార్క్ వెబ్‌గా మారింది. క్రిమినల్స్ డార్క్ వెబ్ లింక్‌లతో పరస్పరం అనుసంధానం చేసుకుంటున్నారు. దీంతో అధికారులు వారిని ట్రాక్ చేయలేక పోతున్నారని కేంద్రం తమ అఫిడవిట్‌లో ఆరోపించింది. ఇక, హింసాత్మక, తీవ్రవాదం, ఉగ్రవాద సంస్థలకు సంబంధించిన కంటెంట్‌ను ప్రచారం చేయడానికి టెలిగ్రామ్ గ్రూపులు, ఛానెళ్లను ఉపయోగిస్తున్నారని కేంద్రం ఆందోళన వ్యక్తం చేసింది. దీనివల్ల తప్పుడు సమాచారం వేగంగా వ్యాప్తి చెందుతోందని, ఫలితంగా శాంతిభద్రతలకు భంగం వాటిల్లుతోందని ఆరోపించింది. పిల్లలపై లైంగిక దాడుల వంటి దృశ్యాలను ఈ యాప్ గ్రూప్‌ల్లో విపరీతంగా షేర్ చేస్తున్నట్లు తెలిపింది. సైబర్ నేరగాళ్లు ఈ వేదికపై నకిలీ ఖాతాలను సృష్టించి.. ఆర్థిక మోసాలకు పాల్పడుతున్నారని మండిపడింది. ఈ మెసేజింగ్ ఎ÷-లాట్‌ఫామ్ దుర్వినియోగంపై ఇటీవలి కాలంలో నేషనల్ సైబర్ క్రైమ్ రిపోర్టింగ్ పోర్టల్‌కు ఫిర్యాదులు పెరిగినట్లు పేర్కొంది. హ్యాకర్ గ్రూప్‌లు కూడా ఈ టెలిగ్రామ్ ఛానళ్లను ఉపయోగించి పెద్ద ఎత్తున డేటా చౌర్యానికి పాల్పడుతున్నట్లు కేంద్రం తన అఫిడవిట్‌లో వెల్లడించింది. అంతేగాక, యూజర్ల వ్యక్తిగత డేటా అయిన మొబైల్ నంబర్లు, ఆధార్ వివరాలు, ఇతర సున్నితర సమాచారాన్ని యాక్సెస్ చేసేలా టెలిగ్రామ్ బాట్స్ పనిచేస్తుండటంపై కేంద్రం ఆందోళన వ్యక్తం చేసింది.

# నీట్ రీటెస్ట్ నిర్వహణకు పక్కాగా ఏర్పాట్లు

- వందతులలను నమ్మొద్దని విద్యార్థులకు వినతి
- 21న రీ టెస్టు కోసం ఏర్పాట్లు పూర్తి: ఎన్‌టిఎ

**న్యూఢిల్లీ, మన జనప్రగతి జూన్ 18:** నీట్-యూజీ రీటెస్టును పకడ్బందీగా నిర్వహించేందుకు విస్తృతమైన ఏర్పాట్లు చేసినట్లు 'నేషనల్ టెస్టింగ్ ఏజెన్సీ' ఎన్‌టిఎ తెలిపింది. విద్యార్థులు ప్రశాంతంగా ఉండి.. పరీక్ష సన్నద్ధతపై దృష్టి పెట్టాలని సూచించింది. షెడ్యూల్ ప్రకారం ఈ నెల 21న రీటెస్టు ఉంటుందని.. పరీక్ష వాయిదా పడుతుందన్న వదంతులను, సోషల్ మీడియా వేదికగా జరిగే దుష్ప్రచారాన్ని నమ్మొద్దని 'ఎక్స్' వేదికగా సందేశం విడుదల చేసింది. ఎన్‌టీఏ నుంచి వచ్చే అధికారిక సమాచారాన్ని మాత్రమే విశ్వసించాలని తెలిపింది. మరోవైపు.. పరీక్ష నిర్వహణపై కేంద్ర విద్యాశాఖ మంత్రి ధర్మేంద్ర ప్రధాన్ ఉన్నతస్థాయి సమీక్ష నిర్వహించారు. అభ్యర్థుల ప్రయోజనాలను దృష్టిలో ఉంచుకునే మే 3నాటి పరీక్షను రద్దు చేశాం. ఈ వ్యవహారం నుంచి పాఠాలు నేర్చుకుని పరీక్షా ప్రక్రియను మరింత బలోపేతం చేశాం. సంబంధిత మంత్రిత్వ శాఖలు, రాష్ట్ర ప్రభుత్వాలు, భద్రతా సంస్థల సమన్వయంతో పరీక్ష నిర్వహణకు ఏర్పాట్లు చేశాం. పటిష్ఠమైన, బహుళ అంచెల భద్రతా చర్యలు తీసుకుంటున్నాం. ఎవరైనా అక్రమాలకు పాల్పడితే కఠిన చర్యలు తప్పవు. పరీక్ష సంబంధిత ఒత్తిడిని ఎదుర్కొంటున్న విద్యార్థులు 'మానస్' మానసిక ఆరోగ్య హెల్ప్‌లైన్ నంబర్‌ను (14416) సంప్రదించి సాయం కోరవచ్చని ఎన్‌టీఏ సూచించింది. పరీక్షకు ఇంకా మూడు రోజులే మిగిలి ఉన్నాయి. ఇప్పటికే సిద్ధమయ్యారు.. కాబట్టి అత్యుత్తమ ప్రదర్శన ఇవ్వడంపైనే దృష్టి పెట్టండి. ప్రశాంతంగా ఉండండి. బాగా విశ్రాంతి తీసుకోండి. మీ నుంచి ఇదే కోరుకుంటున్నాం అని అభ్యర్థులను ఉద్దేశించి ఎన్‌టీఏ పేర్కొంది. తల్లిదండ్రులు, అధ్యాపకులు కూడా.. విద్యార్థులను ప్రశాంతంగా ఉంచాలని, ధ్రువీకరించని సమాచారాన్ని వారితో షేర్ చేసుకోవద్దని విజ్ఞప్తి చేసింది. వారు స్థిరమైన మనసుతో, నిశ్చింతగా పరీక్షకు వెళ్లేలా చూడాలని సూచించింది. పేపర్ లీక్ ఆరోపణల నేపథ్యంలో మే 3నాటి నీట్-యూజీ పరీక్ష రద్దయిన విషయం తెలిసిందే. ఈ వ్యవహారంపై సీబీఐ దర్యాప్తు కొనసాగుతోంది.

# ఆధార్ కార్డు ఐడెంటిటీకి మాత్రమే పరిమితం చేయాలి

(మొదటి పేజీ తరువాయి)

విచారించింది. ఈ పిటిషన్ పై కేంద్ర ప్రభుత్వం, అన్ని రాష్ట్రాల ప్రభుత్వాలకు, కేంద్ర పాలిత ప్రాంతాలకు నోటీసులు జారీ చేసింది. ఆధార్‌ను ఐడెంటిటీ ప్రూఫ్ గా మాత్రమే వాడాలని పౌరసత్వం, నివాసం, అడ్రస్, పుట్టిన తేదీకి సంబంధించిన రుజువుగా వినియోగించకుండా కేంద్ర, రాష్ట్ర, ఎన్నికల సంఘాలకు ఆదేశాలు జారీ చేయాలని పిటిషన్‌లో కోరారు పిటిషనర్ అశ్విని కుమార్ ఉపాధ్యాయ్. ఓటరు నమోదుకు బర్త్ డేట్, రెసిడెంట్ ప్రూఫ్ లకు ఆధార్ కార్డును వినియోగిస్తున్నారని, ఇది ఆధార చట్టానికి విరుద్ధమని పిటిషనర్ వాదించారు. ఆధార్ చట్టం, 2016లోని సెక్షన్ 9 'ఆధార్ పౌరసత్వానికి లేదా రెసిడెంట్ కు ప్రూఫ్ కాదని స్పష్టంగా తెలిపింది ఉడాయ్. అయినప్పటికీ, ఆధార్‌ను స్కూల్ అడ్మిషన్లు,ప్రాపర్టీ కొనుగోలు, బర్త్ ప్రూఫ్ రేషన్ కార్డు, డ్రైవింగ్ లైసెన్స్ పొందడం కోసం వయస్సు, పౌరసత్వం, నివాస ధృవీకరణ పత్రంగా ఉపయోగించడమే కాకుండా, కొత్త ఓటరు నమోదుకు, పుట్టిన తేదీకి, నివాస ధృవీకరణ పత్రంగా కూడా వాడుతున్నారు. ఈ విధంగా, చొరబాటుదారులు, అక్రమ వలసదారులు ఆధార్‌ను ఉపయోగించి వివిధ డాక్యుమెంట్లను పొందుతున్నారని పిటిషన్‌లో కోర్టుకు తెలిపారు. ఎన్నికల ప్రక్రియలలో ధృవీకరణ వ్యవస్థను సమగ్రంగా ప్రక్షాళన చేయాలని, సంస్కరణలను పర్యవేక్షించేందుకు విశ్రాంత సుప్రీంకోర్టు న్యాయమూర్తితో పాటు సైబర్ సెక్యూరిటీ, ఫోరెన్సిక్ నిపుణులతో కూడిన ఉన్నత స్థాయి పర్యవేక్షణ కమిటీని ఏర్పాటు చేయాలని పిటిషన్‌లో కోరారు.

# హైదరాబాద్‌లో జనసేన కార్యాలయం

(మొదటి పేజీ తరువాయి)

తెలుస్తోంది. ఈ కార్యక్రమానికి హాజరు కావాలని ఇప్పటికే రాష్ట్రంలోని జనసైనికులు, వీరమహిళలు, నాయకులకు ఆహ్వానం అందినట్లు తెలుస్తోంది. పార్టీ నూతన కార్యాలయం ప్రారంభోత్సవానికి భారీగా జనసైనికులు తరలి వస్తారని నేతలు అంచనా వేస్తున్నారు. తెలంగాణ రాజకీయాల్లో జనసేన కార్యకలాపాలకు ఈ నూతన కార్యాలయం కేంద్రంగా మారనుందనే ప్రచారం సాగుతోంది. ఈ కొత్త కార్యాలయం ఏర్పాటు తర్వాత.. రాష్ట్రంలో పార్టీ బలోపేతం, సంస్థాగత నిర్మాణం, చేరికలపై ఏపీ డిప్యూటీ సీఎం పవన్ కల్యాణ్ ఫోకస్ చేస్తారని తెలుస్తోంది.

# పేదలందరికీ ఇళ్లు అందించడమే లక్ష్యం

(మొదటి పేజీ తరువాయి)

చేస్తున్నామని వివరించారు. రెండేళ్ల గృహనిర్మాణ శాఖ ప్రగతిపై మంత్రి కొలుసు పార్థసారథి మీడియాతో మాట్లాడారు. వైసీపీ హయాంలో గృహ నిర్మాణానికి అవసరమైన నిధులు సరైన స్థాయిలో విడుదల చేయకపోవడంతో లక్షలాది మంది పేదలు ఇబ్బందులు ఎదుర్కొన్నారని ఆరోపించారు. వివిధ దశల్లో ఉన్న దాదాపు 4 లక్షల ఇళ్ల ప్రాజెక్టులు రద్దు చేశారని ప్రస్తావించారు. జగన్ హయాంలో నిలిపివేసిన గృహ నిర్మాణాలను తిరిగి ప్రారంభించి, ఇప్పటికే 4.50 లక్షల ఇళ్లను పూర్తి చేసి లబ్దిదారులకు తాళాలు అందించినట్లు మంత్రి కొలుసు పార్థసారథి పేర్కొన్నారు. మిగిలిన 4.14 లక్షల ఇళ్లను కూడా పూర్తిచేయాలని ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు ఆదేశించారని తెలిపారు. గృహ నిర్మాణ పథకాన్ని మరింత సమర్థవంతంగా అమలు చేయడానికి దాన్ని రెండేళ్లు పొడిగించినట్లు స్పష్టం చేశారు. జగన్ హయాంలో పేదల ఇళ్ల కోసం సరైన నిధులు కేటాయించలేదని పేర్కొన్నారు. దాదాపు ఆరు లక్షల ఇళ్లకు కేవలం రూ.15 వేలే సహాయం ఇచ్చినట్లు తెలిపారు. 2014 నుంచి 2019 కాలంలో రాష్ట్ర వాటా రూ.50 వేలుగా ఉండగా, హుద్‌హుద్ తుఫాన్ తర్వాత విపత్తు సహాయంగా దాతల ద్వారా రూ.2 లక్షల వరకు నిధులు సమకూర్చినట్లు గుర్తుచేశారు. అర్బన్ హౌసింగ్ యూనిట్ ఖర్చు ఎక్కువగా ఉండటంతో కేంద్ర ప్రభుత్వం కొన్ని ప్రాంతాలను రూరల్ కేటగిరీగా పరిగణించిందని తెలిపారు. అయితే తుడా, సీఆర్డీఏ వంటి ప్రాంతాల్లో అర్బన్ హౌసింగ్ అమలుకు అంగీకారం లభించిందని మంత్రి కొలుసు పార్థసారథి చెప్పారు. ఇళ్ల నిర్మాణం పూర్తి చేయలేని లబ్దిదారులను గుర్తించి ఎస్సీ, ఎస్టీలకు అదనపు నిధులు ఇవ్వాలని సీఎం చంద్రబాబు ఆదేశించారని మంత్రి పార్థసారథి తెలిపారు. అదే విధంగా బీసీలకు కూడా అదనపు ఫండింగ్ ఇవ్వాలని నిర్ణయం తీసుకున్నట్లు తెలిపారు. సుమారు 15 లక్షల ఇళ్ల మంజూరులో కనీసం 9 లక్షల ఇళ్లు ఎందుకు పూర్తికాలేదని సీఎం అడిగారని చెప్పారు. ఈ లోటును పూడ్చేందుకు ప్రభుత్వం ప్రత్యేక చర్యలు తీసుకుంటోందని మంత్రి కొలుసు పార్థసారథి పేర్కొన్నారు.

# అబద్ధాలు చెప్పడం, మోసాలు చేయడం అలవాటే..

(మొదటి పేజీ తరువాయి)

వేసిన పాపానికి ఆంధ్రప్రదేశ్ ఐదేళ్లు నాశనమైందనిఆవేదన వ్యక్తం చేశారు. అధికారం ఇచ్చిన ఐదేళ్లు వైఎస్ జగన్ ఇంట్లో నిద్రపోయారని వ్యంగ్యాస్త్రాలు సంధించారు. తాము చేస్తున్న అభివృద్ధిని తన ఖాతాలో వేసుకోవాలని జగన్ కుట్ర పన్నుతున్నారని ఆరోపించారు. వైసీపీ ప్రభుత్వ హయాంలో ఒక తట్ట మట్టి కూడా వేయలేదని మంత్రి గొట్టిపాటి ఆరోపించారు. నాడు ఒక్క ప్రాంతంలోనూ రహదారి నిర్మాణం చేపట్టలేదని, వెలిగొండ లాంటి ప్రాజెక్టు అభివృద్ధిని కూడా అడ్డుకున్నారంటూ వైసీపీ నేతలపై ఆగ్రహం వ్యక్తం చేశారు. వెలిగొండ ప్రాజెక్టు పూర్తి చేయకుండానే జాతికి అంకితం చేశానంటూ ప్రజలను మోసం చేశారంటూ జగన్‌పై గొట్టిపాటి విమర్శలు గుప్పించారు. కూటమి ప్రభుత్వం అధికారంలోకి వచ్చాక భారీ నీటి పారుదల శాఖ మంత్రి నిమ్మల రామానాయుడు ప్రతి నెలా వెలిగొండ ప్రాజెక్టును పరిశీలిస్తున్నారని మంత్రి తెలిపారు. వెలిగొండ ముంపు గ్రామాల ప్రజలకు రూ.900 కోట్ల నిధులు మంజూరు చేశారని వివరించారు. రాబోయే రోజుల్లో కూటమిలోని పార్టీల నేతలు ఇంటింటికీ తిరిగి ప్రజలతో మమేకమవుతారని మంత్రి గొట్టిపాటి చెప్పారు.

## చంద్రబాబు దుర్మార్గమైన పాలనకు త్వరలో ముగింపు : వైఎస్ జగన్

(మొదటి పేజీ తరువాయి)

పేర్కొన్నారు. ప్రశ్నించే వారిపై కేసులు పెడుతున్నారని, రెడ్‌బుక్ రాజ్యాంగాన్ని అమలు చేస్తున్నారని ఆరోపించారు. చీకటి కొంతకాలమే ఉంటుంది. వెలుగు రాక తప్పదని వెల్లడించారు. మరో ఏడాదిన్నరలో తన పాదయాత్ర ప్రారంభమవుతుందని స్పష్టం చేశారు. ప్రజల తరుపున పార్టీ నాయకులు అండగా నిలబడాలని సూచించారు. పోలవరం ముంపు ప్రాంతాల్లో పరిహారం చెల్లింపుల్లో వివక్ష కొనసాగిస్తున్న ప్రభుత్వంపై పార్టీ పోరాడుతుందని వివరించారు. వైసీపీ హయాంలో చేపట్టిన అభివృద్ధి,సంక్షేమ కార్యక్రమాలను వివరిస్తూ నేటి కూటమి పాలనలో జరుగుతున్న మోసాలను ప్రజలకు వివరించాలని పిలుపునిచ్చారు. వైసీపీ ఇచ్చిన హామీలలో 99శాతం అమలు చేసిన ఘనతను సొంతం చేసుకుందని పేర్కొన్నారు.

# ఎపి మద్యం కుంభకోణం కేసు

(మొదటి పేజీ తరువాయి)

14 రోజుల రిమాండ్ విధిస్తూ న్యాయమూర్తి ఉత్తర్వులు జారీ చేశారు. అనంతరం సునీల్‌ను చంచల్‌గూడ జైలుకు తరలించారు. అంతకుముందు కోర్టులో ఈడీ, సునీల్ తరపు న్యాయవాదులు తమ వాదనలు వినిపించారు. ఈడీ తరపున పీపీ వాదించారు. వైకాపా ప్రభుత్వంలో సునీల్ తండ్రి నాగేశ్వర రావు పౌరసరఫరాల శాఖ మంత్రిగా ఉన్నారని పీపీ కోర్టుకు తెలిపారు. తండ్రి పలుకుబడితో సునీల్ మద్యం రవాణా కాంట్రాక్టులు దక్కించుకుని భారీగా లబ్ది పొందినట్లు ఆధారాలను ఈడీ సేకరించిందన్నారు. కుటుంబసభ్యుల మధ్య రూ.7 కోట్ల లావాదేవీలు జరిగినట్లు ఈడీ గుర్తించిందని చెప్పారు. సుదర్శన కన్‌స్ట్రక్షన్‌కు చెందిన సందీప్, ప్రతాప్‌రెడ్డికి మద్యం రవాణా కాంట్రాక్ట్‌లు వచ్చాయని కోర్టు దృష్టికి తీసుకెళ్లారు. ఈ కాంట్రాక్టులు ఇప్పించినందుకు సుదర్శన కన్‌స్ట్రక్షన్ నుంచి రూ.28 కోట్ల మేర సునీల్‌కు ముడుపులు అందా యని పీపీ తెలిపారు. కేసులో లోతైన దర్యాప్తు జరుగుతోందని.. సరైన సమయ ంలో ఆధారాలను సమర్పిస్తామన్నారు. మద్యం రవాణా కుంభకోణంతో ప్రభు త్వ ఖజానాకు రూ.195 కోట్ల నష్టం వాటిల్లినట్లు పేర్కొన్నారు. వాదనల సునీల్‌కు 14 రోజుల రిమాండ్ విధిస్తూ కోర్టు ఉత్తర్వులు జారీ చేసింది.

మనజనప్రగతి
తెలుగు దినపత్రిక
19 - 06 - 2026

# ప్రజలు మత్తు పదార్థాలకు దూరంగా ఉండాలి

**● మత్తు పదార్థాల రవాణాను అరికట్టాలి: జిల్లా కలెక్టర్ డాక్టర్ ఏ.సిరి**






**కర్నూలు బ్యూరో మన జనప్రగతి జూన్ 18:–** ప్రజలు మత్తు పదార్థాలకు దూరంగా ఉండాలని,మత్తు పదార్థాల సేవనం రవాణా అరికట్టాలని జిల్లా కలెక్టర్ ఆధ్వర్యంలో నిర్వహించిన ధీమాటిక్ యోగ కార్యక్రమంలో జిల్లా కలెక్టర్ ఆదేశాల మేరకు సెట్కూర్ సీఈవో వేణుగోపాల్ ప్రతిజ్ఞ చేయించారు.యోగ ఆంధ్ర కార్యక్రమంలో ఈగల్ టీం వారు మత్తు పదార్థాలు గుట్కా ,గాంజా , హాఫీమ్,ఎం డి ఎం మరియు ఇతర కెమికల్స్ ను ఎవరు వాడరాదని ,ఎవరు రవాణా చేయకూడదని ,మత్తు పదార్థాలకు ఎవరు బానిస కారాదని అన్న విషయాన్ని ప్రజలకు అవగాహన కల్పించాలి, తెలియజేయాలి అన్న ఉద్దేశంతో యోగ కొరకు సమావేశమైన అందరి చేత జిల్లా కలెక్టర్ డాక్టర్ ఎ.సిరి ఆధ్వర్యంలో సెట్కూర్ సి ఈ ఓ వేణుగోపాల్ ప్రతిజ్ఞ చేయించారు.ఈ ప్రతిజ్ఞ కార్యక్రమానికి జాయింట్ కలెక్టర్ నూరుల్ ఖమర్ ,పాణ్యం శాసనసభ్యులు గౌరు చరిత ,మున్సిపల్ కమిషనర్ చల్లా ఓబులేసు ,రీజనల్ టూరిజం అధికారి లక్ష్మీనారాయణ ,మున్సిపల్ హెల్త్ ఆఫీసర్ డాక్టర్ రఘు ,సెట్కూర్ సి ఈ ఓ వేణుగోపాల్,ఎస్ ఏ పి క్యాంపు డి ఎస్ పి మహబూబ్ బాషా ,ఆయుష్ జిల్లా యోగా నోడల్ అధికారి డాక్టర్ అమర్నాథ్,ఆయుష్ కోఆర్డినేటర్ డాక్టర్ ప్రసాద్,యోగ రాష్ట్ర సెక్రటరీ అవినాష్ ,కర్నూల్ మున్సిపల్ కార్పొరేషన్ పారిశుద్ధ కార్మికులు మొదలగువారు పాల్గొన్నారు.

# పిజిఆర్ఎస్ అర్జీదారులకు కలెక్టర్ ఫోన్



**కర్నూలు బ్యూరో మన జనప్రగతి జూన్ 18:–**పిజిఆర్ఎస్ కు సంబంధించి రాష్ట్ర విద్యా శాఖా మంత్రి నారా లోకేష్ గారి కార్యాలయం నుండి వచ్చిన అర్జీలను పరిశీలించి, జిల్లా కలెక్టర్ డాక్టర్ ఏ. సిరి అర్జీదారులతో ఫోన్ లో మాట్లాడి సమస్యల గురించి అడిగి తెలుసుకున్నారు.గురువారం కలెక్టరేట్ లోని తన ఛాంబర్ నుండి అర్జీదారులకు కలెక్టర్ ఫోన్ చేసి మాట్లాడారు. ఇందులో భాగంగా రెవెన్యూ శాఖకు సంబంధించి తుగ్గలి మండలం సి. శ్రీనివాసులు, మంత్రాలయం మండలం విజయ లక్ష్మి తో వారి సమస్యల గురించి విచారించి, అనంతరం సంబంధిత తహసిల్దార్లతో మాట్లాడి వెంటనే సమస్యలను పరిష్కరించాల్సిందిగా ఆదేశించారు. జిల్లా కలెక్టర్ ప్రతి వారం స్వయంగా అర్జీదారులతో మాట్లాడి అర్జీలను పరిష్కరించడం ద్వారా అర్జీదారులు సంతృప్తిని వ్యక్తం చేస్తున్నారు.సమావేశంలో పిజిఆర్ఎస్ నోడల్ అధికారి మరియు జిల్లా ఎంప్లాయిమెంట్ అధికారి దీప్తి పాల్గొన్నారు.

# ట్రిపుల్ ఐటీ ప్రవేశాలు సజావుగా జరిగేలా చూడండి



**వేంపల్లె మన జనప్రగతి జూన్ 18:–**ఇడుపులపాయ ట్రిపుల్ ఐటీ లో శుక్రవారం నుంచి జరిగే విద్యార్థుల ప్రవేశాలను సజావుగా జరిగేలా చూడాలని డైరెక్టర్ ఆచార్య గడ్డం విజయప్రకాష్ అన్నారు. ట్రిపుల్ ఐటీ లోని కేంద్ర గ్రంథాలయంలో గురువారం సాయంత్రం కౌన్సిలింగ్ కోసం నియమించిన సిబ్బందితో ఆయన ప్రత్యేక సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఈ ప్రవేశాల కోసం తెలుగు రాష్ట్రాలకు చెందిన విద్యార్థులు వారి తల్లిదండ్రులు వస్తుంటారని వారికి ఎలాంటి ఇబ్బందులు తలెత్తకుండా చూడాలన్నారు. వారికోసం ప్రత్యేకంగా కుర్చీలు,షామియానాలు ఏర్పాటు చేయడం తో పాటు మంచినీటి వసతి ఏర్పాటు చేయాలన్నారు. విద్యార్థులు వారి తల్లిదండ్రులు కోసం హాస్టల్స్ లో కాలకృత్యాలు తీర్చుకునేందుకు ఏర్పాట్లు చేయాలన్నారు. కౌన్సిలింగ్ కు ఎలాంటి ఇబ్బందులు లేకుండా అన్ని చర్యలు తీసుకోవాలన్నారు. కార్యక్రమంలో ఏవో రవికుమార్, అకడమిక్ డీన్ రమేష్ కైలాస్, ఇతర అధ్యాపకులు పాల్గొన్నారు.

# జులై 11న అన్ని కోర్టు ప్రాంగణంలలో జాతీయ లోక్ అదాలత్



**కర్నూలు బ్యూరో మన జనప్రగతి జూన్ 18:–**జిల్లా న్యాయ సేవా సదన్ లో జిల్లా ప్రధాన న్యాయమూర్తి/జిల్లా న్యాయ సేవాధికార సంస్థ చైర్మన్ జి.కబర్ధి సూచనల మేరకు జిల్లా న్యాయ సేవాధికార సంస్థ కార్యదర్శి బి.లీలా వెంకట శేషాద్రి మునిసిపల్, మరియు సచివాలయం,మరియు కెనరా లీడ్ బ్యాంకు డిస్ట్రిక్ట్ మేనేజర్,బి యస్ యన్ యల్ అధికారులతో జులై 11 న జరుగబోయే జాతీయ లోక్ అదాలత్ పై గురువారం సమీక్ష సమావేశం నిర్వహించారు.ఈ సమావేశములో కోర్టులలో ఉన్న సివిల్ కేసులు, భూ సేకరణ కేసులు, టాక్స్ కేసులు, మున్సిపల్ కేసులు త్వరితగతిన పరిష్కరించేందుకు చర్యలు తీసుకోవాలని అధికారులకు సూచించారు. ఈ లోక్ అదాలత్ లో ఎక్కువ కేసులు పరిష్కారం అయ్యేలా ప్రత్యేక దృష్టి సారించి ఈ లోక్ అదాలత్ ను విజయవంతం అయ్యేలా కృషి చేయాలని కోరారు.ప్రతి రోజు ఉమ్మడి కర్నూలు మరియు నంద్యాలలో గల కోర్టుల నందు ప్రీ లోక్ అదాలత్ సిట్టింగ్స్ జరుగుచున్నాయని ఈ అవకాశాన్ని ఉపయోగించుకుని కక్షి దారులు తమ కేసులను ఈ ప్రీ సిట్టింగ్ లోక్ అదాలత్ లలో రాజీపూర్వకంగా పరిష్కరించుకోగలరని కోరారు.ఈకార్యక్రమంలో మున్సిపల్ అధికారులు, సచివాలయం అధికారులు,బ్యాంకు అధికారులు, భూ సేకరణ అధికారులు పాల్గొన్నారు.



# యోగ ద్వారా మానసిక ఒత్తిడి దూరం

**● ప్రతి ఒక్కరూ నిత్యం యోగా చేయాలి: జిల్లా కలెక్టర్ డాక్టర్ ఏ. సిరి**






**కర్నూలు జిల్లా బ్యూరో మన జనప్రగతి జూన్ 18:** మానసిక ఒత్తిడిని తగ్గించుకుని ఆరోగ్యంగా జీవించేందుకు యోగా ఎంతో ఉపయోగకరమని, ప్రతి ఒక్కరూ నిత్యం యోగా చేయాలని కర్నూలు జిల్లా కలెక్టర్, మున్సిపల్ కార్పొరేషన్ స్పెషల్ ఆఫీసర్ డాక్టర్ ఏ. సిరి సూచించారు.అంతర్జాతీయ యోగా దినోత్సవం సందర్భంగా గురువారం కర్నూలు ఎస్ఏపీ క్యాంపు ఆవరణలో నిర్వహించిన పారిశుద్ధ్య కార్మికుల థీమాటిక్ యోగా కార్యక్రమంలో ఆమె పాల్గొని మాట్లాడారు. యోగా ద్వారా రక్తపోటు, మధుమేహం వంటి వ్యాధులను నియంత్రించవచ్చని తెలిపారు. ప్రస్తుత కాలంలో పెరుగుతున్న మానసిక ఒత్తిడికి యోగా ఉత్తమ పరిష్కారమని పేర్కొన్నారు.చిన్నారులు ప్రదర్శించిన అడ్వాన్స్డ్ యోగా ఆసనాలను కలెక్టర్ అభినందించారు. వారికి శిక్షణ అందించిన గురువులు, ప్రోత్సహించిన తల్లిదండ్రులను ప్రశంసించారు. ప్రభుత్వం పర్యాటక ప్రాంతాలు, ఆలయాల్లో యోగా కార్యక్రమాలను నిర్వహించడం ద్వారా ప్రజల్లో అవగాహన పెంచుతోందని తెలిపారు.కర్నూలు నగరాన్ని పరిశుభ్రంగా ఉంచుతున్న పారిశుద్ధ్య కార్మికుల సేవలను కలెక్టర్ కొనియాడారు. విధుల నిర్వహణలో రక్షణ పరికరాలను తప్పనిసరిగా వినియోగించుకోవాలని సూచించారు. ప్రజలు కూడా చెత్తను ఎక్కడ పడితే అక్కడ వేయకుండా నగర పరిశు భ్రతకు సహకరించాలని కోరారు.ఈ కార్యక్రమంలో జాయింట్ కలెక్టర్ నూరుల్ ఖమర్, పాణ్యం ఎమ్మెల్యే గౌరు చరిత, మున్సిపల్ కమిషనర్ చల్లా ఓబులేసు, టూరిజం అధికారులు, ఆయుష్ శాఖ ప్రతినిధులు, యోగా నిర్వాహకులు తదితరులు పాల్గొన్నారు.

# జూన్ 24న జిల్లాలో ముఖ్యమంత్రి పర్యటనను విజయవంతం చేయాలి.

**జొన్నగిరి జియో మైసూర్ గోల్డ్ మైన్స్ సందర్శన - బహిరంగసభకు పకడ్బందీ ఏర్పాట్లు చేయాలి: జిల్లా కలెక్టర్ డాక్టర్ ఏ.సిరి.**





**కర్నూలు బ్యూరో మన జనప్రగతి జూన్ 18:–** రాష్ట్ర ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు ఈ నెల 24న కర్నూలు జిల్లాలో పర్యటించనున్న నేపథ్యంలో అన్ని శాఖల అధికారులు సమన్వయంతో పనిచేసి ముఖ్యమంత్రి పర్యటనను విజయవంతం చేయాలని జిల్లా కలెక్టర్ డాక్టర్ ఏ.సిరి ఆదేశించారు.గురువారం కలెక్టరేట్ సమావేశ మందిరంలో ముఖ్యమంత్రి పర్యటన ఏర్పాట్లపై వివిధ శాఖల అధికారులతో జిల్లా కలెక్టర్ సమీక్షా సమావేశం నిర్వహించారు.ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ...ముఖ్యమంత్రి తొలుత హెలిప్యాడ్‌కు చేరుకుని జొన్నగిరిలోని జియో మైసూర్ గోల్డ్ మైన్స్‌ను సందర్శిస్తారని తెలిపారు. ఇందులో భాగంగా భూమిపూజ, బంగారం పంపిణీ కార్యక్రమం, ప్లాంట్ పరిశీలన అనంతరం బహిరంగ సభలో పాల్గొంటారని వివరించారు.ముఖ్యమంత్రి పర్యటన సందర్భంగా ఎటువంటి లోపాలు తలెత్తకుండా ముందస్తు ప్రణాళికతో అన్ని ఏర్పాట్లు పూర్తి చేయాలని కలెక్టర్ సూచించారు. హెలిప్యాడ్,రహదారులు,బారికేడింగ్,పార్కింగ్ ఏర్పాట్లను రోడ్లు మరియు భవనాల శాఖ అధికారులు పూర్తి చేయాలని ఆదేశించారు. తాగునీరు,నిరంతర విద్యుత్ సరఫరా,ఇంటర్నెట్,పారిశుధ్యం,లైటింగ్, సౌండ్ సిస్టమ్,ఎల్ఈడీ స్క్రీన్లు, మొబైల్ టాయిలెట్లు, మెడికల్ క్యాంప్‌లు, తదితర ఏర్పాట్లను సంబంధిత శాఖల అధికారులు ఏర్పాటు చేయాలని ఆదేశించారు. అలాగే వ్యవసాయ రంగానికి సంబంధించి పీఎండీఎస్, డ్రిప్ ఇరిగేషన్,జలధార–జలహారతి, స్వచ్ఛాంధ్రస్వర్ణాంధ్ర, డి ఆర్ డి ఏ, స్కిల్ డెవలప్మెంట్ తదితర కార్యక్రమాల ద్వారా సాధించిన విజయాలను ప్రతిబింబించేలా ప్రదర్శన స్టాల్స్ ఏర్పాటు చేయాలని ఆదేశించారు.ప్రొటోకాల్ నిబంధనలకు అనుగుణంగా వీవీఐపీ, వీఐపీ అతిథుల కోసం ప్రత్యేక సీటింగ్ ఏర్పాట్లు చేయాలని,భద్రతా చర్యలను మరింత కట్టుదిట్టం చేయాలని సూచించారు. సమావేశానికి వచ్చిన ప్రజలకు భోజనం ఏర్పాట్లలో లోపం లేకుండా చూడాలని కలెక్టర్ అధికారులను ఆదేశించారు.సమావేశంలో జాయింట్ కలెక్టర్ నూరుల్ ఖమర్, జిల్లా రెవెన్యూ అధికారి వెంకట నారాయణమ్మ, పత్తికొండ ఆర్డీవో ఓబులేసు, కర్నూలు ఆర్డీవో సందీప్ కుమార్, ఆదోని ఇంచార్జి సబ్ కలెక్టర్ మధుసూదన్ రెడ్డి, సంబంధిత అధికారులు పాల్గొన్నారు.

# కూటమి ప్రభుత్వ రెండేళ్ల విజయోత్సవ సభలో ఎమ్మెల్యే నంద్యాల




**ప్రొద్దుటూరు స్టాఫ్ రిపోర్టర్ మన జనప్రగతి జూన్ 18:–**కడపలోని పుత్తా ఎస్టేట్ ప్రాంగణంలో నిర్వహించిన "2 ఏళ్ల నమ్మకం అభివృద్ధి, సంక్షేమం" కూటమి ప్రభుత్వ పాలన (గ్రీన్ ఎనర్జీ) విజయోత్సవ సభలో ప్రొద్దుటూరు ఎమ్మెల్యే నంద్యాల వరదరాజుల రెడ్డి పాల్గొన్నారు. ఈ కార్యక్రమంలో జిల్లా ఇంచార్జి మంత్రి సవితమ్మ, జిల్లా కలెక్టర్ శ్రీధర్ చెరుకూరి, జిల్లా ఎస్పీ నచికేత్ విశ్వనాథ్, జిల్లా జాయింట్ కలెక్టర్ నిధిమీనాలతో కలిసి ఎమ్మెల్యే హాజరయ్యారు. ఈ సందర్భంగా టీడీపీ యువనేత నంద్యాల కొండారెడ్డి కూడా పాల్గొన్నారు. సభలో కూటమి ప్రభుత్వం రెండేళ్ల పాలనలో అమలు చేసిన సంక్షేమ, అభివృద్ధి కార్యక్రమాలు, ప్రజలకు అందించిన సేవలు, గ్రీన్ ఎనర్జీ రంగంలో చేపట్టిన చర్యలను ప్రస్తావించారు. ప్రభుత్వం ప్రజల విశ్వాసాన్ని నిలబెట్టుకుంటూ అభివృద్ధి పథంలో ముందుకు సాగుతోందని నాయకులు పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో టీడీపీ కడప పార్లమెంట్ అధ్యక్షుడు చదిపిరాళ్ల భూపేష్ రెడ్డి, జమ్మలమడుగు ఎమ్మెల్యే మరియు ప్రభుత్వ విప్ చదిపిరాళ్ల ఆదినారాయణ రెడ్డి, కమలాపురం ఎమ్మెల్యే పుత్తా చైతన్య రెడ్డి, కడప ఎమ్మెల్యే మరియు ప్రభుత్వ విప్ మాధవి రెడ్డి, మైదుకూరు ఎమ్మెల్యే పుట్టా సుధాకర్ యాదవ్, మాజీ ఎమ్మెల్సీ పుత్తా నరసింహారెడ్డి, టీడీపీ కడప జిల్లా కోఆర్డినేటర్ శ్రీనివాసుల రెడ్డి, బీజేపీ జిల్లా అధ్యక్షుడు సుబ్బారెడ్డి, జనసేన జిల్లా అధ్యక్షుడు సుంకర శ్రీనివాస్, మాజీ ఎమ్మెల్సీ బీటెక్ రవి, రాష్ట్ర షేక్ వెల్ఫేర్ అండ్ డెవలప్మెంట్ కార్పొరేషన్ చైర్మన్, టీడీపీ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి డాక్టర్ వీఎస్ ముక్తియార్, రాజంపేట పార్లమెంట్ అధ్యక్షుడు జగన్ మోహన్ రాజు, టీడీపీ కడప పార్లమెంట్ ప్రధాన కార్యదర్శి వై.ఎస్.జబివుల్లా, ఈవి సుధాకర్ రెడ్డి, కడప జిల్లా డీసీసీ బ్యాంకు చైర్మన్ మంచూరు సూర్యనారాయణ రెడ్డితో పాటు జిల్లా కూటమి నాయకులు,కార్యకర్తలు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.

# బ్రాహ్మణపల్లె హైస్కూల్లో ప్రతిభావంతుడైన విద్యార్థిక




**యజ్ఞేశ్ యాదవ్‌కు ఘన సత్కారం**

**నేటి అత్యుత్తమ విద్యార్థులే రేపటి దేశ ప్రగతికి దిక్సూచులు: హెచ్ఎం మార్తమ్మ**

**పులివెందుల టౌన్ మన జనప్రగతి జూన్ 18:–** దేశ భవిష్యత్తు పార్లమెంటులో కాదు, పాఠశాల గదుల్లోనే నిర్మితమవుతుందని బ్రాహ్మణపల్లె జిల్లా పరిషత్ హైస్కూల్ ప్రధానోపాధ్యాయురాలు (హెచ్ఎం) మార్తమ్మ పేర్కొన్నారు. గ్రామీణ ప్రాంతాల్లో ఎంతో నైపుణ్యం గల విద్యార్థులు ఉన్నారని, సుశిక్షితులైన ఉపాధ్యాయులు వారి ప్రతిభకు సానపెడితే ఏపీజే అబ్దుల్ కలాం లాంటి శాస్త్రవేత్తలు, మోక్షగుండం విశ్వేశ్వరయ్య లాంటి ఇంజనీర్లు, ఉన్నత సివిల్ సర్వీసెస్ అధికారులు వెలుగులోకి వస్తారని ఆమె ఆశాభావం వ్యక్తం చేశారు.పులివెందుల మున్సిపాలిటీ పరిధిలోని బ్రాహ్మణపల్లె జిల్లా పరిషత్ హైస్కూల్లో గురువారం పదో తరగతిలో అత్యుత్తమ ప్రతిభ కనబరిచిన విద్యార్థికి అభినందన సభ నిర్వహించారు.ఈ ఏడాది పదవ తరగతి పరీక్షల్లో 575 మార్కులు సాధించి స్కూల్ టాపర్‌గా నిలవడమే కాకుండా, ప్రతిష్టాత్మక ట్రిపుల్ ఐటి కళాశాలలో సీటు సాధించిన 'రామట్లపల్లె' కు చెందిన లోమడ 'యజ్ఞేశ్ యాదవ్'ను పాఠశాల సిబ్బంది ఘనంగా సత్కరించారు.**స్ఫూర్తిదాయకం.. యజ్ఞేశ్ యాదవ్ ప్రతిభ:** ఈ సందర్భంగా హెచ్ఎం మార్తమ్మ మాట్లాడుతూ, నేటి ప్రతిభావంతులైన విద్యార్థులే రేపటి దేశ ప్రగతికి దశాదిశా నిర్దేశకులుగా మారుతారన్నారు. అటువంటి అత్యుత్తమ స్థాయి విద్యార్థులను సత్కరించడం ద్వారా మిగతా విద్యార్థులకు కూడా చదువుపై మరింత స్ఫూర్తి, పట్టుదల పెరుగుతాయని తెలిపారు. బ్రాహ్మణపల్లె హైస్కూల్ పేరుప్రఖ్యాతులను మండల వ్యాప్తంగా వినిపింపజేసిన యజ్ఞేశ్ యాదవ్‌ను ఆమె ప్రత్యేకంగా అభినందించారు.**నగదు ప్రోత్సాహకం అందజేత:** కార్యక్రమంలో భాగంగా ట్రిపుల్ ఐటి సీటు సాధించిన లోమడ యజ్ఞేశ్ యాదవ్‌తో పాటు, అతని మాతృమూర్తిని హెడ్మాస్టర్, ఉపాధ్యాయులు దుశ్శాలువాతో ఘనంగా సత్కరించారు. అనంతరం పాఠశాల బయాలజీ ఉపాధ్యాయుడు అన్నారెడ్డి సుధాకర్ రెడ్డి, ప్రాథమిక పాఠశాల ఉపాధ్యాయుడు ఇమ్మానుయేల్ కలిసి విద్యార్థికి నగదు ప్రోత్సాహక బహుమతిని అందించి, భవిష్యత్తులో మరిన్ని ఉన్నత శిఖరాలను అధిరోహించాలని ఆకాంక్షించారు.**హాజరైన ప్రముఖులు:** ఈ అభినందన కార్యక్రమంలో హైస్కూల్ హెడ్మాస్టర్ మార్తమ్మతో పాటు ఉపాధ్యాయులు ప్రకాష్ రెడ్డి, సుధాకర్ రెడ్డి, నాగయ్య, రామాంజనేయరెడ్డి, విజయ్ కుమార్ రెడ్డి, నాగ రవీంద్రారెడ్డి, రఘునాథ రెడ్డి, ఖేల్ కర్, ఇమ్మానుయేల్, వనిత మరియు విద్యార్థులు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.

# ఎన్యూమరేషన్ పత్రాల పంపిణీ

**- పరిశీలిస్తున్న వైసీపీ పార్టీ మండల కన్వీనర్ మిట్టపల్లి యదుభూషణ్ రెడ్డి**





**గాలివీడు మన జనప్రగతి జూన్ 18:** ఓటర్ల జాబితా సవరణ ఎస్ ఐ ఆర్ కార్యక్రమంలో భాగంగా గాలివీడు గ్రామం పెద్దూరు కస్పానందు, శెట్టివారిపల్లి, బలిజేపల్లి, బుర్జుపల్లి, పక్కి రెడ్డిగారి పల్లి పరిధిలో ఉన్న 185,186,190, 189,187,188 బూత్ లలో ,బి ఎల్ ఓ లు , బి ఎల్ ఏ ల సమక్షంలో ఓటర్లకు ఎన్యూమరేషన్ ఫారాలు అందజేశారు. డబల్ ఎంట్రీ , డెత్ కార్డులు , దొంగ ఓట్లను ఎల గుర్తించాలి, ప్రతి బూత్ ను ఎలా పరిశీలించాలి అనే దాని పై మిట్టపల్లి యదుభూషణ్ రెడ్డి వైసిపి బి ఎల్ ఏ లకు అవగాహన కల్పించారు.

# ఘనంగా దేవిరెడ్డి శివశంకర్ రెడ్డి జన్మదిన వేడుకలు



**పులివెందుల అర్బన్ మన జనప్రగతి జూన్ 18:** వైఎస్సార్ కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు దేవిరెడ్డి శివశంకర్ రెడ్డి జన్మదిన వేడుకలు పులివెందుల పట్టణంలో ఘనంగా జరిగాయి.కచేరి రోడ్డు నందు గల వీరనారాయణ అంధుల ఆశ్రమంలో మున్సిపల్ విభజన విభాగ అధ్యక్షుడు పాలగిరి ప్రదీప్ ఆధ్వర్యంలో ఈ వేడుకలను నిర్వహించారు.ఈ సందర్భంగా ఆశ్రమంలోని అంధుల సమక్షంలో కేక్ కట్ చేసి,వారికి పండ్లు పంపిణీ చేశారు.దేవిరెడ్డి శివశంకర్ రెడ్డి ఆయురారోగ్యాలతో వర్ధిల్లాలని ఆకాంక్షిస్తూ ఆశ్రమ నిర్వాహకులు,సభ్యులు శుభాకాంక్షలు తెలిపారు.ఈ కార్యక్రమంలో 5వ వార్డు మాజీ కౌన్సిలర్ ఖాదర్ భాషతో పాటు కార్యకర్తలు హరి,రాజశేఖర్,రవి,సందీప్, సుదర్శన్ తదితరులు పాల్గొని వేడుకలను విజయవంతం చేశారు.

# ప్రభుత్వ డీకేటీ భూమిపై కబ్జా యత్నం..!

**- మాధవరం రెవెన్యూ పరిధిలో 25 సెంట్ల స్థలం చదును చేసినట్లు ఆరోపణలు**



**సిద్ధవటం మన జనప్రగతి జూన్ 18:-** సిద్ధవటం మండలంలోని మాధవరం రెవెన్యూ పరిధి శకరాజుపల్లి గ్రామ సమీపంలోని సర్వే నంబర్ 427/1లో ఉన్న సుమారు 25 సెంట్ల ప్రభుత్వ డీకేటీ భూమిని జేసీబీ యంత్రంతో చదును చేసి కబ్జా చేసేందుకు యత్నించినట్లు స్థానికులు ఆరోపించారు. ఈ విషయంపై రెవెన్యూ అధికారులు వెంటనే చర్యలు తీసుకోవాలని గ్రామస్థులు కోరుతున్నారు. టీడీపీ మండల మాజీ అధ్యక్షుడు సామ శ్రీనివాసులు మాట్లాడుతూ స్థానికులకు ఉపయోగపడాల్సిన ప్రభుత్వ భూమిని ఆక్రమించేందుకు ప్రయత్నించడం బాధాకరమన్నారు. భూమి అన్యాక్రాంతం కాకుండా రెవెన్యూ శాఖ హెచ్చరిక బోర్డులు ఏర్పాటు చేసి రక్షణ చర్యలు చేపట్టాలని కోరారు. ఈ విషయమై వీఆర్వో హరికృష్ణ స్పందిస్తూ, స్థానికుల ఫిర్యాదు మేరకు స్థలాన్ని పరిశీలించగా ప్రభుత్వ భూమిగా గుర్తించినట్లు తెలిపారు. విషయం తహసీల్దార్ విజయ్‌కుమార్ దృష్టికి తీసుకెళ్లామని, సంబంధిత స్థలంలో హెచ్చరిక బోర్డులు ఏర్పాటు చేసి భూమిని పరిరక్షించే చర్యలు చేపడతామని చెప్పారు.

# 20న మిట్టమాని పల్లి గ్రామంలో వెలసిన శ్రీ ఉమామహేశ్వర స్వామి ఆలయ ముఖద్వారం కాంపౌండ్ వాల్ గోడ ప్రారంభం

**- ప్రారంభ కార్యక్రమానికి మైదుకూరు శాసనసభ్యుడు పుట్ట సుధాకర్ యాదవ్**





**మైదుకూరు మన జనప్రగతి జూన్ 18:-**మైదుకూరు మండలం మిట్టమాని పల్లె గ్రామంలో వెలసిన శ్రీ ఉమామహేశ్వర స్వామి ఆలయానికి సంబంధించి ముఖద్వారం కాంపౌండ్ వాల్ గోడ అదే గ్రామానికి చెందిన కీర్తిశేషులు కొండిబోయిన ఓబులేసు యాదవ్ గారి కుమారుడు యాదవ్. వారి ధర్మపత్ని ప్రవంతి కుటుంబ సభ్యులచే సొంత నిధులు వెచ్చించి నిర్మించారు. రెండు సంవత్సరాల క్రిందట మిట్టమాని పల్లె గ్రామానికి చెందిన గ్రామస్తుల సహాయ సహకారాలతో శ్రీ ఉమామహేశ్వర స్వామి ఆలయాన్ని నిర్మించారు. అప్పటినుంచి భక్తులచే పూజలు అందుకుంటున్న శ్రీ ఉమామహేశ్వర స్వామి ఆలయానికి ముఖ ద్వారం కాంపౌండ్ వాల్ గోడ నిర్మించడానికి కీర్తిశేషులు కొండిపోయిన ఓబులేసు యాదవ్ కుమారుడు రవికుమార్ యాదవ్ ముందుకొచ్చారు. ఇందుకోసం సొంత నిధులు వెచ్చించి నైపుణ్యం కలిగిన వారి చేత ముఖద్వారం ఆర్చి నిర్మించారు. ముఖద్వారంపై చుట్టూ నంది విగ్రహాలు. ఒకవైపున వినాయకుడు ఆయన వాహనం మూషికం. మధ్యలో శ్రీ ఉమామహేశ్వరులు నంది వాహనం. మరో ప్రక్కన శ్రీ సుబ్రహ్మణ్యం స్వామి నెమలి వాహనం చూడముచ్చటగా విగ్రహాలు ఏర్పాటు చేశారు. వివిధ రకాల రంగురంగులతో ముఖద్వారాన్ని తీర్చిదిద్దారు. ఈనెల 20వ తేదీన ముఖ ద్వారం వద్ద వేద పండితులచే హోమం. శ్రీ ఉమామహేశ్వర స్వామి ఆలయంలో అభిషేక పూజలు నిర్వహిస్తున్నారు. శ్రీ ఉమామహేశ్వర స్వామి ఆలయం. ముఖద్వారం సందర్శించే భక్తుల కోసం మధ్యాహ్నం 12 గంటలకు అన్న ప్రసాద వితరణ ఏర్పాటు చేశారు. ఇందుకోసం కొండిబోయిన రవి కుమార్ యాదవ్ వారి కుటుంబ సభ్యులు ఏర్పాట్లు చేస్తున్నారు. ఇందులో భాగంగా మైదుకూరు శాసనసభ్యుడు పుట్ట సుధాకర్ యాదవ్ ను కార్యక్రమానికి ఆహ్వానించారు.

# ఓటరు జాబితా ప్రక్షాళనలో ప్రజలు భాగస్వాములు కావాలి



**సిద్ధవటం మన జనప్రగతి జూన్ 17:-**మండలంలోని మాధవరం-1 గ్రామ పంచాయతీ పరిధిలోని వెంకటేశ్వరాపురం గ్రామం బూత్ నంబర్-31లో ప్రత్యేక ఓటరు జాబితా సవరణ (సర్) కార్యక్రమాన్ని మంగళవారం నిర్వహించారు. ఈ కార్యక్రమాన్ని టీడీపీ నాయకులు బీఎల్‌వోలు, బీఎల్‌ఏలతో కలిసి పరిశీలించి ఓటర్లకు అవగాహన కల్పించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ, భారత ఎన్నికల సంఘం చేపట్టిన ప్రత్యేక సవరణ కార్యక్రమం ద్వారా ఓటరు జాబితాను మరింత పారదర్శకంగా, ఖచ్చితంగా రూపొందించే చర్యలు చేపట్టినట్లు తెలిపారు. చనిపోయిన వ్యక్తుల పేర్లు, గ్రామంలో నివసించని వారి ఓట్లు, ఇతర అక్రమ నమోదులను తొలగించి అర్హులైన ప్రతి ఓటరు పేరు జాబితాలో ఉండేలా చర్యలు తీసుకుంటున్నట్లు పేర్కొన్నారు. ఓటర్లు తమ వివరాలను సరిచూసుకొని అవసరమైన మార్పులు, చేర్పులు చేసుకోవాలని సూచించారు. వెల్ఫేర్ అసిస్టెంట్ హరీష్, 4వ వార్డు సభ్యుడు సామల చెంగయ్య, బూత్ ఇంచార్జ్ జానపాటి సుబ్బరాయుడు, బండి ఓబిలేశు, బీఎల్‌వోలు, బీఎల్‌ఏలు, స్థానిక ఓటర్లు పాల్గొన్నారు.

# ఒంటరి ముస్లిం మహిళ మృతి

**అంత్యక్రియలు నిర్వహించి మానవత్వం చాటిన ముస్లిం సోదరులు**



**పులివెందుల అర్బన్ మన జనప్రగతి జూన్ 18:**స్థానిక మున్సిపాలిటీ పరిధిలోని బ్రాహ్మణ బజార్‌లో గురువారం ఒక విషాదకర సంఘటన వెలుగులోకి వచ్చింది.గత కొన్ని సంవత్సరాలుగా ఒంటరిగా నివసిస్తున్న షేక్ శిలార్బి అనే ముస్లిం మహిళ తన నివాసంలోనే కన్నుమూశారు.మహిళ ఉంటున్న ఇల్లు లోపలి నుంచి లాక్ చేసి ఉండటం, అక్కడి నుండి తీవ్రమైన దుర్వాసన వస్తుండటంతో చుట్టుపక్కల వారు గమనించారు.వారు వెంటనే ఇంటి యజమాని చంద్రశేఖర్ గుప్తకు సమాచారం అందించారు.దీనిపై స్పందించిన ఆయన స్థానిక పోలీస్ స్టేషన్‌లో ఫిర్యాదు చేశారు.సమాచారం అందుకున్న ఎస్సై మధుసూదన్ రెడ్డి సంఘటనా స్థలానికి పోలీసు సిబ్బందిని పంపి వివరాలు సేకరించాల్సిందిగా ఆదేశించారు.విషయం తెలిసిన వెంటనే జమైత్తుల ఆన్సర్ కమిటీ సభ్యులు,ముస్లిం మత పెద్దలు అక్కడికి చేరుకున్నారు. పోలీసుల సహకారంతో తలుపులు బద్దలు కొట్టి లోపలికి వెళ్లి చూడగా సదరు మహిళ బాత్రూమ్ వద్ద కింద పడి మరణించి ఉండటాన్ని గుర్తించారు.శరీరం నుండి తీవ్రమైన దుర్వాసన వస్తున్నప్పటికీ వెనకడుగు వేయకుండా ఇది అల్లా సేవ కార్యక్రమం అనే భావనతో ముస్లిం సోదరులు మానవత్వాన్ని చాటుకున్నారు.శవాన్ని బయటకు తీసి,ముస్లిం మత సాంప్రదాయాల ప్రకారం గౌరవప్రదంగా అంత్యక్రియలు నిర్వహించారు.మహిళ మృతిపై ప్రాథమిక సమాచారం మేరకు ఎటువంటి అనుమానాలు లేవని పోలీసులు మరియు స్థానికులు వ్యక్తపరిచారు.ఈ మానవతా కార్యక్రమంలో జమైత్తుల ఆన్సర్ కమిటీ సభ్యులు పందు భాయ్,భాషా భాయ్,హఫీజ్,హిదైతుల్లా, నజీర్ సాబ్,కరీముల్లా సాబ్ తదితరులు పాల్గొని తమ ఉదారతను చాటుకున్నారు.

# నాణ్యమైన విద్యకు చిరునామా చిట్వేలి ఉన్నత పాఠశాల



**చిట్వేలి మన జనప్రగతి జూన్ 18:-** చిట్వేలి పిఎం జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల నందు 2026 - 27 విద్యా సంవత్సరానికి అడ్మిషన్లు జోరుగా సాగుతున్నాయని పాఠశాల ప్రధానోపాధ్యాయులు దుర్గరాజు తెలిపారు. విద్యార్థుల కోసం ప్రభుత్వం తీసుకొస్తున్న వివిధ కార్యక్రమాలను చూసి జిల్లా నుంచే కాకుండా చుట్టుపక్కల జిల్లాల నుంచి పాఠశాల గురించి తెలుసుకొని వారి యొక్క పిల్లలను చిట్వేలి పాఠశాలలో చేర్పించేందుకు భారీగా వస్తున్నారని అన్నారు. ప్రైవేటు పాఠశాలల ఫీజుల భారం మోయలేక ప్రైవేట్ పాఠశాలలకు దీటుగా విద్యను అందిస్తున్న చిట్వేలి ప్రభుత్వ పాఠశాల వైపు ఆకర్షితులు అవుతున్నారని తెలిపారు. ఇప్పటివరకు 200 అడ్మిషన్లు జరిగాయని పాఠశాల ప్రధానోపాధ్యాయులు తెలియజేశారు. భారీగా వస్తున్న అడ్మిషన్ల కోసం ప్రత్యేకంగా కొంతమంది ఉపాధ్యాయులతో కమిటీని ఏర్పాటు చేయడం జరిగిందని తెలిపారు. ప్రభుత్వం తీసుకువస్తున్న విప్లవాత్మక మార్పులను చూసి చిట్వేలి ప్రభుత్వ పాఠశాల వైపు వస్తున్నారని, సుమారు 60మంది అనుభవజ్ఞులైన ఉపాధ్యాయ సిబ్బంది, ఆధునిక సాంకేతిక విధానాలను ఉపయోగించి విద్యా బోధన, అన్ని సౌకర్యాలతో కూడిన ప్రయోగశాలలు, మెనూ ప్రకారం ఆరోగ్యకరమైన డొక్కా సీతమ్మ మధ్యాహ్న భోజన పథకం, విశాలమైన తరగతి గదులు, క్రీడా మైదానం, ఈ మధ్యనే విద్యార్థుల తాగునీటి కోసం ప్రభుత్వం 5లక్షల రూపాయల విలువైన మంచినీటి శుద్ధి యంత్రాన్ని కూడా పాఠశాలకు మంజూరు చేయడం జరిగిందని తెలిపారు.

# గ్రామాల్లో పారిశుద్ధ్యంపై ప్రత్యేక దృష్టి పెట్టాలి

**పంచాయతీ కార్యదర్శుల సమావేశంలో ఎంపీడీవో ఫణి రాజకుమారి సూచనలు**



**సిద్ధవటం మన జనప్రగతి జూన్ 18:-**మండలంలోని గ్రామాలను పరిశుభ్రంగా ఉంచేందుకు ప్రత్యేక చర్యలు చేపట్టాలని ఎంపీడీవో ఫణి రాజకుమారి పంచాయతీ కార్యదర్శులకు సూచించారు. గురువారం ఎంపీపీ సభాభవనంలో నిర్వహించిన పంచాయతీ కార్యదర్శుల సమావేశంలో ఆమె మాట్లాడారు..గ్రామాల్లో అపరిశుభ్రతకు తావులేకుండా చర్యలు తీసుకోవాలని, ప్రజల్లో పారిశుద్ధ్యంపై అవగాహన కల్పించాలని సూచించారు. సిద్ధవటం ఆకుల వీధిలో గుర్తించిన చెత్తను పారిశుద్ధ్య కార్మికులతో తొలగించినట్లు తెలిపారు. బ్రాహ్మణ వీధిలో మురుగునీటి కాలువలపై అక్రమ నిర్మాణాలు చేపట్టి నీటి ప్రవాహానికి ఆటంకం కలిగిస్తున్న వారిని గుర్తించి నోటీసులు జారీ చేస్తామని హెచ్చరించారు. మండలంలోని 18 గ్రామ పంచాయతీల ప్రజలు హరిత రాయబారులకు చెత్త అందజేసి గ్రామాలను పరిశుభ్రంగా ఉంచేందుకు సహకరించాలని ఆమె కోరారు. సమావేశంలో మండల విస్తరణ అధికారి మెహతాబ్ యాస్మిన్, పంచాయతీ కార్యదర్శులు పాల్గొన్నారు.


# లియాఫీ సౌత్ సెంట్రల్ జోన్ అధ్యక్షుడిగా జంపాల కృష్ణారెడ్డి పునఃఎన్నిక

**- ఏజెంట్ల సమస్యల పరిష్కారమే ప్రధాన అజెండన్న జంపాల కృష్ణారెడ్డి**



**తొండూరు మన జనప్రగతి జూన్ 18:**హైదరాబాద్‌లోని శుభం కన్వెన్షన్ హాల్‌లో జరిగిన లైఫ్ ఇన్సూరెన్స్ ఏజెంట్స్ ఫెడరేషన్ ఆఫ్ ఇండియా (లియాఫీ1964) సౌత్ సెంట్రల్ జోన్ సమావేశంలో ఆంధ్రప్రదేశ్, తెలంగాణ, కర్ణాటక రాష్ట్రాల ప్రతినిధుల సమక్షంలో జంపాల కృష్ణారెడ్డి రెండోసారి సౌత్ సెంట్రల్ జోన్ అధ్యక్షుడిగా ఏకగ్రీవంగా ఎన్నికయ్యారు.ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ..ఏజెంట్ల సంక్షేమం,హక్కుల పరిరక్షణ, సమస్యల పరిష్కారమే తన ప్రధాన లక్ష్యమని తెలిపారు.బీమా రంగంలో వస్తున్న మార్పులకు అనుగుణంగా ఏజెంట్ల ప్రయోజనాల కోసం నిరంతరం పోరాటం కొనసాగిస్తామని పేర్కొన్నారు. పదవులు శాశ్వతం కావని, కానీ ఏజెంట్ల సమస్యల పరిష్కారం కోసం తన కృషి ఎప్పటికీ కొనసాగుతుందని అన్నారు.ఏజెంట్లకు గ్రూప్ ఇన్సూరెన్స్ పరిమితిని రూ.2 లక్షల నుంచి రూ.15 లక్షలకు పెంచడం, మెడిక్లెయిమ్ పథకాల్లో జీవిత భాగస్వామిని చేర్చడం వంటి డిమాండ్ల సాధన కోసం కృషి చేస్తామని చెప్పారు. అలాగే ప్రతి బ్రాంచ్‌ను సందర్శించి ఏజెంట్ల సమస్యలను తెలుసుకుని అధికారులతో చర్చించి పరిష్కారానికి చర్యలు తీసుకుంటామని తెలిపారు.భీమా రంగంలో ఎన్ని మార్పులు వచ్చినా ఏజెంట్ల హక్కుల కోసం లియాఫీ1964 సంస్థ ముందుండి పోరాడుతుందని పేర్కొన్న ఆయన, తనపై విశ్వాసం ఉంచి మరోసారి ఏకగ్రీవంగా ఎన్నుకున్న ఏజెంట్లందరికీ కృతజ్ఞతలు తెలిపారు. తనకు అప్పగించిన బాధ్యతలను అంకితభావంతో నిర్వర్తిస్తానని హామీ ఇచ్చారు.జంపాల కృష్ణారెడ్డి పునఃఎన్నికపై జమ్మలమడుగు లియాఫీ అధ్యక్షుడు గురుశేఖర్, రాయచోటి ఏజెంట్ గుజ్జుల లోకేశ్వరరెడ్డి, ప్రొద్దుటూరు బ్రాంచ్ అధ్యక్షుడు సి.నాగసుధాకర్ రెడ్డి, డివిజన్ జనరల్ సెక్రటరీ ఆర్.సి.సుబ్రహ్మణ్యం, ట్రెజరర్ శ్రీనివాసులు, జోనల్ ఈసీ సభ్యుడు టి. కృష్ణ తదితరులు అభినందనలు తెలిపారు

# ప్రజా సమస్యల పరిష్కారానికి ఎమ్మెల్యే ప్రజా దర్బార్



**ప్రొద్దుటూరు స్టాఫ్ రిపోర్టర్ మన జనప్రగతి జూన్ 18:-**ప్రజల సమస్యలను నేరుగా తెలుసుకుని వాటి పరిష్కారానికి చర్యలు చేపట్టే ఉద్దేశంతో ప్రొద్దుటూరు ఎమ్మెల్యే శుక్రవారం ప్రజా దర్బార్ నిర్వహించనున్నారు. ప్రొద్దుటూరులోని తెలుగుదేశం పార్టీ కార్యాలయంలో ఉదయం 10 గంటల నుంచి మధ్యాహ్నం 2 గంటల వరకు ఈ కార్యక్రమం జరగనుంది. ఈ సందర్భంగా నియోజకవర్గ ప్రజలు తమ సమస్యలు, వినతిపత్రాలు మరియు అభ్యర్థనలను ఎమ్మెల్యేకు నేరుగా తెలియజేయవచ్చని కార్యాలయ వర్గాలు వెల్లడించాయి. ప్రొద్దుటూరు నియోజకవర్గ ప్రజలందరూ ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకుని తమ సమస్యల పరిష్కారానికి ముందుకు రావాలని కోరారు. అలాగే ప్రజా దర్బార్‌కు హాజరయ్యే వారు ఆధార్ కార్డు, రేషన్ కార్డు తప్పనిసరిగా వెంట తీసుకురావాలని ఎమ్మెల్యే కార్యాలయం సూచించింది.

మన జనప్రగతి
తెలుగు దినపత్రిక
నిజం మా ధర్మం | వార్త మా వంతు | అభివృద్ధి మా లక్ష్యం
19 - 06 - 2026

## ఘనంగా బోడె రామచంద్ర యాదవ్ పుట్టినరోజు వేడుకలు





**పోరుమామిళ్ల మన జనప్రగతి జూన్ 18:–**బీసీవై పార్టీ నాయకులు శివారపు నరసింహ యాదవ్, రేగలగడ్డ నారాయణ యాదవ్ ఆధ్వర్యంలో గురువారం పార్టీ రాష్ట్ర అధ్యక్షులు బోడె రామచంద్ర యాదవ్ 45 వ పుట్టినరోజు వేడుకలను పోరుమామిళ్ల పట్టణంలో ఘనంగా నిర్వహించారు. ప్రభుత్వ ఆసుపత్రి ఎదురుగా నిర్వహించిన వేడుకలకు బద్వేల్ నియోజవర్గం నలుమూలల నుంచి తరలివచ్చిన బిసివై పార్టీ నాయకులు, కార్యకర్తలు, అభిమానులు ప్లకార్డులు చేత పట్టి బోడె రామచంద్ర యాదవ్ నాయకత్వం వర్ధిల్లాలి, బిసివై పార్టీ జిందాబాద్ అంటూ నినాదాలు చేశారు. వెయ్యిమందికి అన్న వితరణ కార్యక్రమం ఏర్పాటు చేశారు. పుట్టినరోజు వేడుకల్లో పాల్గొన్న పలువురు బోడె రామచంద్ర యాదవ్ సామాజిక సేవలను కొని యాడారు. ఈ సందర్భంగా నాయకులు శివారపు నరసింహ యాదవ్, రేగలగడ్డ నారాయణ యాదవ్ మాట్లాడుతూ...సమాజాసేవే ధ్యేయంగా భవిష్యత్తులో సేవా కార్యక్రమాలను మరింతగా విస్తృత పరుస్తామని అన్నారు. రాబోయే స్థానిక సంస్థల ఎన్నికల్లో రాష్ట్ర వ్యాప్తంగా అన్ని విభాగాల్లో బిసివై పార్టీ పోటీ చేస్తుందని అన్నారు. రాష్ట్ర వ్యాప్తంగా బిసివై పార్టీకి అన్ని వర్గాల ప్రజల నుంచి మద్దతు లభిస్తోందని అన్నారు. త్వరలో పార్టీ ఇంచార్జులను నియమించబోతోందని, అంతేకాకుండా మా నాయకుడు భరోసా యాత్రకు కూడా సిద్ధమవుతున్నారని తెలిపారు. ఈ కార్యక్రమంలో శ్రీనివాస్, హుస్సేన్, రామయ్య, రోషయ్య, బాల గురయ్య, కొండయ్య, వెంకట సుబ్బయ్య, సుధాకర్, మహేష్, చిన్న నరసింహులు, సూర్యనారాయణ, కాశయ్య, పోలయ్య, మాదవ్, రమేష్ తదితరులు పాల్గొన్నారు.

## చేపల మార్కెట్‌లో కుళ్ళిన చేపలు, రొయ్యలు

**● రెండు దుకాణాలు సీజ్: హెల్త్ ఆఫీసర్ డాక్టర్ యువ అన్వేష్**



**తిరుపతి మన జనప్రగతి జూన్ 18:–** నగరంలోని చేపల మార్కెట్లో కుళ్ళి దుర్వాసనతో కూడిన చేపలు, రొయ్యలు ఉన్న రెండు దుకాణాలను సీజ్ చేశామని నగరపాలక సంస్థ హెల్త్ ఆఫీసర్ డాక్టర్ యువ అన్వేష్ తెలిపారు. జిల్లా కలెక్టర్ సూచనలతో, కమిషనర్ ఆదేశాల మేరకు లీలా మహల్ వద్ద గల చేపల మార్కెట్ లో వెటర్నరీ ఆఫీసర్, పారిశుద్ధ్య సిబ్బందితో కలిసి గురువారం ఉదయం ఆకస్మిక తనిఖీ లు నిర్వహించామని తెలిపారు. తిరుపతి నగరంలోని లీలామహల్ వద్ద గల చేపల మార్కెట్ లో 22 షాపులు ఉన్నాయి. ఇక్కడ కుళ్ళిన చేపలు విక్రాయిస్తున్నట్లు పిర్యాదులు వచ్చాయని తెలిపారు. చేపలు, రొయ్యలను ఫ్రీజర్లలో ఉంచి విక్రాయిస్తున్నారని తెలపడంతో తనిఖీ లు నిర్వహించామని తెలిపారు. ఇందులో షాప్ నంబర్ 9, షాప్ నెంబర్ 10 షాపులలో చెడిపోయినటువంటి నిల్వ ఉంచిన చేపలను, రొయ్యలను గుర్తించామని తెలిపారు. ఫ్రీజర్ కి మూతలు లేకుండా సరియైన పద్ధతిలో నిలువ చేయకపోవడం వలన అందులోని చేపలన్ని పురుగులు పట్టి దుర్వాసన్ వస్తోందని తెలిపారు. ఆ రెండు షాపులలో నిల్వ ఉన్నటువంటి చేపలను తీయించి వాటిపై క్రిమిసంహారకాలను చల్లించి, మున్సిపల్ వాహనంలో డంపింగ్ యార్డుకు తరలించామని తెలిపారు. మున్సిపల్ కార్పొరేషన్ చట్టంలోని సెక్షన్ 492 నుంచి 498 వరకు 521 సెక్షన్ 541 నుంచి 546 వరకు మరియు 622సెక్షన్ లను అనుసరించి తనిఖీలు నిర్వహించి అందులో ప్రజారోగ్యమునకు హాని కలిగించే విధంగా ఉన్నటువంటి చేపలను స్వాధీనం చేసుకొని సదరు 9,10 షాపులకు ట్రేడ్ లైసెన్సులు రద్దు చేసి సీజ్ చేశామని తెలిపారు. మిగిలిన 20 షాపులకు పరిస్థితులను వివరించి ప్రజా ఆరోగ్య దృష్ట్యా ఇప్పుడు వాళ్లు ఉంచుకున్న పరిస్థితులను పరిసరాలను మరింత మెరుగ్గా ఉంచి ప్రజల వినియోగమునకు నాణ్యమైన చేపలను ఎప్పటికప్పుడు తెచ్చుకొని విక్రయించాలని, పరిసరాలను పరిశుభ్రంగా ఉంచుకోవాలని ఆదేశించారు. ఎప్పటికప్పుడు నాణ్యమైన చేపలు, తదితరాలను తీసుకువచ్చి ప్రజల వినియోగం వ్యాపారం చేసుకోవాలని, అలా లేనిచో ట్రేడ్ లైసెన్స్ రద్దుచేసి పై తెలిపిన చట్టం ప్రకారం చర్యలు తీసుకుంటామని హెచ్చరించారు. ఈ తనికీలకు సంఘ నాయకులు, దుకాణదారులు సహకరించారని తెలిపారు. ఈ తనిఖీల్లో వెటర్నరీ ఆఫీసర్ డాక్టర్ గుణశేఖర్, శానిటరీ సూపర్ వైజర్ చెంచయ్య, ఆరోగ్య శాఖ సిబ్బంది, తదితరులు ఉన్నారు.

## స్పెషల్ ఇంటెన్సివ్ రివిజన్లో ప్రతి ఓటరు భాగస్వామి కావాలి: ఈఆర్ఓ శారదా దేవి

**తిరుపతి, మన జనప్రగతి జూన్ 18 :–** భారత ఎన్నికల సంఘం ఆదేశాల మేరకు నిర్వహిస్తున్న స్పెషల్ ఇంటెన్సివ్ రివిజన్ (SIR)–2026 కార్యక్రమంలో ప్రతి ఓటరు భాగస్వామి కావాలని తిరుపతి నియోజకవర్గ ఓటర్ నమోదు అధికారి శారదా దేవి పిలుపునిచ్చారు. గురువారం ఇందిరానగర్, బాలాజీ కాలనీల్లో జరుగుతున్న సర్ కార్యక్రమాన్ని ఆమె పరిశీలించారు.జూన్ 15 నుంచి జూలై 14 వరకు బీఎల్ఓలు ఇంటింటికీ వెళ్లి ఎన్యుమరేషన్ ఫారాలు అందజేస్తారని, వాటిని బీఎల్ఓలు, బీఎల్ఏలు లేదా ఆన్‌లైన్ ద్వారా సమర్పించవచ్చని తెలిపారు. ప్రభుత్వం సూచించిన గుర్తింపు పత్రాల్లో ఏదైనా ఒకటి సమర్పించిన అర్హుల పేర్లను తుది ఓటర్ల జాబితాలో చేర్చనున్నట్లు చెప్పారు.మరణించిన వారు, ఇతర ప్రాంతాలకు శాశ్వతంగా వెళ్లిన వారు, ద్వంద్వ నమోదులు ఉన్న వారి పేర్లను తొలగించి, కొత్త ఓటర్ల నమోదు, ఓటు బదిలీ ప్రక్రియను చేపడతామని తెలిపారు. ఓటర్లకు సందేహాలు ఉంటే బీఎల్ఓలు, ఏఈఆర్ఓలు, ఈఆర్ఓలను సంప్రదించాలని సూచించారు. కార్యక్రమంలో ఎన్నికల సిబ్బంది, బీఎల్ఓలు, బీఎల్ఏలు పాల్గొన్నారు.



## ప్రొద్దుటూరుకు డిప్యూటీ డీఈఓను వెంటనే నియమించాలి: డివైఎఫ్ఐ డిమాండ్



**ప్రొద్దుటూరు స్టాఫ్ రిపోర్టర్ మన జనప్రగతి జూన్ 18:–**ప్రొద్దుటూరులో డిప్యూటీ డీఈఓ పోస్టు ఖాళీగా ఉండటంతో విద్యా పరిపాలన దెబ్బతింటోందని, తక్షణమే డిప్యూటీ డీఈఓను నియమించాలని డివైఎఫ్ఐ ప్రొద్దుటూరు పట్టణ అధ్యక్షుడు మేరీ కుమార్, కార్యదర్శి విశ్వనాథ్ డిమాండ్ చేశారు. గురువారం ప్రొద్దుటూరులోని డిప్యూటీ డీఈఓ కార్యాలయం వద్ద నిర్వహించిన విలేకరుల సమావేశంలో వారు మాట్లాడారు. గతంలో డిప్యూటీ డీఈఓగా పనిచేసిన మీనాక్షి బదిలీ అయిన తరువాత ఆ పోస్టు ఖాళీగానే ఉందని, విద్యా శాఖకు సంబంధించిన సమస్యలను ఉన్నతాధికారుల దృష్టికి తీసుకెళ్లేందుకు సరైన అధికారి లేక ఇబ్బందులు ఎదురవుతున్నాయని తెలిపారు. కొత్త విద్యా సంవత్సరం ప్రారంభ దశలోనే పలు పరిపాలనా సమస్యలు తలెత్తే అవకాశం ఉందని ఆందోళన వ్యక్తం చేశారు.ప్రస్తుతం ఉన్న ఎంఈవోలు ప్రజల సమస్యలను పట్టించుకోవడం లేదని, దీనివల్ల ప్రైవేట్, కార్పొరేట్ పాఠశాలలు ఇష్టారాజ్యంగా వ్యవహరిస్తున్నాయని ఆరోపించారు. విద్యా హక్కు చట్టం అమలులో కూడా నిర్లక్ష్యం కనిపిస్తోందని, ఫిర్యాదులు చేసినా స్పందన లేదని విమర్శించారు. డిప్యూటీ డీఈఓ లేకపోవడంతో పర్యవేక్షణ వ్యవస్థ బలహీనపడిందని, విద్యా శాఖ పనితీరు ప్రభావితమవుతోందని పేర్కొన్నారు. కాబట్టి జిల్లా ఉన్నతాధికారులు వెంటనే స్పందించి ప్రొద్దుటూరుకు డిప్యూటీ డీఈఓను నియమించాలని డిమాండ్ చేశారు.

## వంక నీటితో ప్రమాదకరంగా మారిన రహదారి

**- తక్షణమే మరమ్మతులు చేపట్టాలని స్థానికుల విజ్ఞప్తి**



**తొండూరు మన జనప్రగతి జూన్ 18:–**తొండూరుకాంబల్లి ప్రధాన రహదారిపై ఉన్న వంకల కారణంగా వర్షపు నీరు నిలిచిపోవడంతో రహదారి ప్రమాదకరంగా మారింది. రోడ్డుపై ఏర్పడిన పెద్ద గుంతలో వర్షపు నీరు నిల్వ ఉండటంతో వాహనదారులు తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొంటున్నారు. ఈ మార్గంలో కాంబల్లి గ్రామస్తులతో పాటు పొలాలకు వెళ్లే రైతులు, చుట్టుపక్కల గ్రామాల ప్రజలు నిత్యం రాకపోకలు సాగిస్తుంటారు. రోడ్డుపై నీరు నిలిచిపోవడంతో ద్విచక్ర వాహనదారులు అదుపుతప్పి జారిపడే ఘటనలు తరచూ జరుగుతున్నాయని స్థానికులు ఆందోళన వ్యక్తం చేస్తున్నారు.ఇరువైపులా పిచ్చిమొక్కలు పెరిగిపోవడం, చిన్నపాటి వర్షానికే రహదారి జలమయం కావడం వల్ల ప్రమాదాల ముప్పు మరింత పెరిగిందని పేర్కొన్నారు. సంబంధిత అధికారులు వెంటనే స్పందించి రహదారికి మరమ్మతులు చేపట్టి, వర్షపు నీరు నిల్వ కాకుండా చర్యలు తీసుకోవాలని వాహనదారులు, రైతులు మరియు గ్రామస్తులు కోరుతున్నారు.

## వేంపల్లె ఉర్దూ జూనియర్ కళాశాల విద్యార్థిని రాష్ట్ర స్థాయిలో ప్రతిభ



**వేంపల్లె మన జనప్రగతి జూన్ 18:–**ఈ రోజు విడుదల అయినా ఇంటర్ సప్లిమెంటరీ పరీక్ష ఫలితాలలో ఇంటర్మీడియట్ ద్వితీయ సంవత్సరం ఫలితాల్లో వేంపల్లె ప్రభుత్వ ఉర్దూ జూనియర్ కళాశాల విద్యార్థిని ఎస్. నూర్జహాన్ ప్రతిభ కనబరిచి రాష్ట్ర స్థాయిలో కళాశాలకు ప్రత్యేక గుర్తింపు తీసుకొచ్చింది.బై పి సి విభాగానికి చెందిన ఆమె మొత్తం 1000 మార్కులకు గాను 988 మార్కులు సాధించి అసాధారణ ప్రతిభను చాటుకుంది.ప్రభుత్వ విద్యాసంస్థల్లోనూ అత్యుత్తమ ఫలితాలు సాధించవచ్చని నూర్జహాన్ మరోసారి నిరూపించింది.ఈ సందర్భంగా కళాశాల ప్రిన్సిపాల్ ఎస్. రవి మాట్లాడుతూ, విద్యార్థిని పట్టుదల, అధ్యాపకుల కృషి, తల్లిదండ్రుల ప్రోత్సాహమే ఈ విజయానికి కారణమన్నారు. నాణ్యమైన విద్యతో మరింత మంది విద్యార్థులను ఉన్నత స్థానాలకు తీసుకెళ్లేందుకు కళాశాల కట్టుబడి ఉందని తెలిపారు.విద్యార్థిని నూర్జహాన్‌ను అధ్యాపక బృందం ఘనంగా అభినందించి, భవిష్యత్తులో మరిన్ని విజయాలు సాధించాలని ఆకాంక్షించారు.

## నెట్ జీరో & హెల్తీ క్యాంపస్ కార్యక్రమాన్ని విజయవంతంగా అమలు చేయాలి: కలెక్టర్ వెంకటేశ్వర్



**తిరుపతి మన జనప్రగతి జూన్ 18:–** సంక్షేమ హాస్టళ్లు, ఆశ్రమ పాఠశాలలు, కేజీబీవీలు తదితర విద్యా సంస్థలను పర్యావరణహిత, ఆరోగ్యకర క్యాంపస్‌లుగా తీర్చిదిద్దేందుకు చేపట్టిన నెట్ జీరో & హెల్తీ క్యాంపస్ (NZHC) కార్యక్రమాన్ని సమర్థవంతంగా అమలు చేయాలని జిల్లా కలెక్టర్ డా. ఎస్. వెంకటేశ్వర్ అధికారులను ఆదేశించారు.గురువారం కలెక్టరేట్‌లో జరిగిన సమీక్షా సమావేశంలో ఆయన మాట్లాడుతూ, తిరుపతి జిల్లాలో తొలి దశలో 58 విద్యా సంస్థలను ఎంపిక చేసినట్లు తెలిపారు. సౌరశక్తి వినియోగం, వర్షపు నీటి సంరక్షణ, శాస్త్రీయ వ్యర్థాల నిర్వహణ, మొక్కల పెంపకం వంటి నాలుగు ప్రధాన అంశాలపై కార్యక్రమం దృష్టి సారిస్తుందని చెప్పారు.అన్ని శాఖలు సమన్వయంతో పనిచేసి అందుబాటులో ఉన్న నిధులు, వనరులను వినియోగించి కార్యక్రమాన్ని విజయవంతం చేయాలని సూచించారు. జిల్లాను రాష్ట్రంలో ఆదర్శ నెట్ జీరో & హెల్తీ క్యాంపస్ జిల్లాగా తీర్చిదిద్దడమే లక్ష్యమన్నారు. సమావేశంలో వివిధ శాఖల అధికారులు పాల్గొన్నారు.

## మలేరియా నిర్మూలనపై అవగాహన కార్యక్రమం



**సిద్ధవటం మన జనప్రగతి జూన్ 18:** మండలంలోని లింగంపల్లి గ్రామంలో పి.కొత్తపల్లి ప్రాథమిక ఆరోగ్య కేంద్రం ఆధ్వర్యంలో గురువారం మలేరియా నిర్మూలనపై అవగాహన కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా వైద్యాధికారి డాక్టర్ రంగలక్ష్మి సూచనల మేరకు హెల్త్ అసిస్టెంట్ వెంకటసుబ్బయ్య మాట్లాడుతూ దోమల వ్యాప్తిని అరికట్టేందుకు కొబ్బరి బోండాలు, ప్లాస్టిక్ గ్లాసులు, పాత టైర్లు, పూల కుండీలలో నీరు నిల్వ ఉండకుండా జాగ్రత్తలు తీసుకోవాలని సూచించారు. పరిసరాలను పరిశుభ్రంగా ఉంచుకోవడం ద్వారా మలేరియా వంటి వ్యాధులను నివారించవచ్చన్నారు.కార్యక్రమంలో హెల్త్ సూపర్వైజర్ శారదాదేవి, ఆరోగ్య కార్యకర్తలు ఉమామహేశ్వరి, అరుణ తదితరులు పాల్గొన్నారు.

## నేడు వ్యవసాయ విద్యుత్ సరఫరాలో అంతరాయం

**వేముల మన జనప్రగతి జూన్ 18:–**వేముల సబ్‌స్టేషన్ పరిధిలోని శేసన్నగారిపల్లె ఫీడర్‌కు చెందిన 11 కేవీ విద్యుత్ లైన్ల మరమ్మతు పనుల కారణంగా నేడు (జూన్ 19) ఉదయం 9 గంటల నుంచి మధ్యాహ్నం 1 గంట వరకు విద్యుత్ సరఫరా నిలిపివేయనున్నట్లు విద్యుత్ శాఖ ఏఈ శ్రీనివాసులు తెలిపారు.ఈ విషయాన్ని గురువారం సాయంత్రం విడుదల చేసిన ఒక ప్రకటనలో ఆయన వెల్లడించారు. సంబంధిత ప్రాంతాల విద్యుత్ వినియోగదారులు, ముఖ్యంగా రైతులు, ముందస్తుగా అవసరమైన ఏర్పాట్లు చేసుకోవాలని సూచించారు. ఈ విషయాన్ని గమనించి విద్యుత్ శాఖకు సహకరించాలని ఏఈ శ్రీనివాసులు కోరారు. మరమ్మతు పనులు పూర్తయిన వెంటనే విద్యుత్ సరఫరాను పునరుద్ధరిస్తామని తెలిపారు.


## వేంపల్లెలో ఎస్ఐఆర్ ఓటర్ జాబితా ఇంటింటి సర్వే

**- ఓటర్ల వెరిఫికేషన్‌లో పాల్గొన్న జనసేన నేత డా.దాసరి రవిశంకర్**




**వేంపల్లె మన జనప్రగతి జూన్ 18:–**ఎన్నికల కమిషన్ చేపట్టిన స్పెషల్ ఇంటెన్సివ్ రివిజన్ (ఎస్ఐఆర్) ఓటర్ జాబితా ఇంటింటి సర్వే కార్యక్రమం వేంపల్లె గరుగు వీధిలో నిర్వహించారు. ఈ ఓటర్ల వెరిఫికేషన్ కార్యక్రమంలో పులివెందుల జనసేన సీనియర్ నేత డాక్టర్ దాసరి రవిశంకర్ పాల్గొన్నారు. స్థానిక బీఎల్ఓలు, సచివాలయ సిబ్బందితో కలిసి ఇంటింటికీ వెళ్లి ఓటరు జాబితాను పరిశీలించి వివరాలను ధృవీకరించారు.అర్హులైన ప్రతి ఒక్కరి పేరు ఓటరు జాబితాలో ఉండేలా చూడాలని, డూప్లికేట్, మరణించిన వారి పేర్లను తొలగించాలని డా.దాసరి రవిశంకర్ సూచించారు. పారదర్శకంగా ఓటరు జాబితా రూపొందాలంటే ప్రజలంతా సహకరించాలని కోరారు. ఈ కార్యక్రమం లో పద్మ రాజ్ కుమార్, సుకూర్ తదితరులు పాల్గొన్నారు.

## చెన్నూరు మండల విద్యాశాఖ అధికారిగా జె.సునీత నియామకం



**చెన్నూరు మన జనప్రగతి జూన్ 18:–**చెన్నూరు మండలం విద్యాశాఖ అధికారిగా జె సునీతను నియమిస్తూ జిల్లా విద్యాశాఖ అధికారులు ఆదేశాలు జారీ చేశారు. గురువారం చెన్నూరు ఎంఈఓ1 గా జె సునీత బాధ్యతలు చేపట్టారు. ఇక్కడ పనిచేసిన గంగిరెడ్డి మే 31న పదవి విరమణ చేయడంతో ఆ స్థానంలో సునీతను ఎంఈఓ గా నియమించారు. కడప ప్రభుత్వ జూనియర్ కళాశాలలో స్కూల్ అసిస్టెంట్ గా పనిచేస్తున్న సునీత పదోన్నతి పొందారు. ఈ సందర్భంగా మండల విద్యాశాఖ అధికారి జె సునీత మాట్లాడుతూ పాఠశాలల్లో మౌలిక సదుపాయాలు విద్యార్థుల విద్యాభివృద్ధికి పని చేస్తానని తెలిపారు. మండలంలో వివిధ పాఠశాలల్లో పనిచేసే ఉపాధ్యాయులు సహకరించాలని కోరారు.

# వైకాపా బలోపేతానికి శంకర్ రెడ్డి సేవలు అనన్యసామాన్యం

**- జన్మదిన వేడుకల్లో వైకాపా నేతలు**



**పులివెందుల అర్బన్ మన జనప్రగతి జూన్ 18:**వైకాపా పార్టీ అభివృద్ధికి శంకర్ రెడ్డి అందించిన సేవలు వెలకట్టలేనివని శంకర్ రెడ్డి జన్మదిన వేడుకలలో భాగంగా వైకాపా నాయకులు పేర్కొన్నారు.గురువారం దేవిరెడ్డి శంకర్ రెడ్డి జన్మదినం సందర్భంగా కడప జిల్లా చేనేత ప్రధాన కార్యదర్శి దాసరి ఈశ్వరయ్య ఆధ్వర్యంలో పులివెందుల అందుల ఆశ్రమంలో అన్నదాన(బిరియాని)కార్యక్రమం నిర్వహించి,కేక్ కట్ చేసి ఘనంగా జన్మదిన వేడుకలు నిర్వహించారు. ఈకార్యక్రమంలో సింహాద్రిపురం మండల అధ్యక్షులు దేవిరెడ్డి శ్రీకాంత్ రెడ్డి,మండల ప్రధాన కార్యదర్శి హృషి కేశవ రెడ్డి మరి ఇతర వైకాపా శ్రేణులు పాల్గొన్నారు.


# జలధార కార్యక్రమం రాష్ట్రానికే ఆదర్శం: మంత్రులు



**మదనపల్లి మన జనప్రగతి జూన్ 18 :-** జిల్లాలో అమలవుతున్న జలధార కార్యక్రమం రాష్ట్రానికే ఆదర్శంగా నిలిచిందని రాష్ట్ర ఇన్‌చార్జి మంత్రి బీసీ జనార్దన్ రెడ్డి, రవాణా శాఖ మంత్రి మండిపల్లి రాంప్రసాద్ రెడ్డి తెలిపారు.రాష్ట్ర ప్రభుత్వం రెండేళ్ల పాలన పూర్తి చేసుకున్న సందర్భంగా గురువారం మదనపల్లిలో నిర్వహించిన జిల్లా స్థాయి వేడుకల్లో వారు పాల్గొన్నారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ, జిల్లా కలెక్టర్ నిశాంత్ కుమార్ నాయకత్వంలో జలధార కార్యక్రమం నీటి సంరక్షణ, చెరువుల అనుసంధానం, భూగర్భ జలాల పెంపులో విశేష ఫలితాలు సాధించిందన్నారు.కరువు ప్రభావిత ప్రాంతాల్లో నీటి లభ్యత పెరగడంతో వ్యవసాయం, పశుసంవర్ధక రంగాలకు మేలు జరిగిందని పేర్కొన్నారు. జలధార కార్యక్రమం ప్రజా ఉద్యమంగా మారి భవిష్యత్ తరాలకు నీటి భద్రత కల్పించే దిశగా సాగుతోందని తెలిపారు.ఈ సందర్భంగా కార్యక్రమం విజయవంతానికి కృషి చేసిన జిల్లా కలెక్టర్ నిశాంత్ కుమార్, జిల్లా యంత్రాంగం, అధికారులు, ప్రజాప్రతినిధులు, ప్రజలను మంత్రులు అభినందించారు.

# రూ.17 లక్షల సీఎంఆర్ఎఫ్ చెక్కుల పంపిణీ

**- లబ్ధిదారులకు అండగా ప్రభుత్వం: ఎమ్మెల్యే కె.ఇ. శ్యామ్ కుమార్**



**పత్తికొండ మన జనప్రగతి జూన్ 18:-**పత్తికొండలోని ఎమ్మెల్యే క్యాంపు కార్యాలయంలో గురువారం నిర్వహించిన కార్యక్రమంలో పత్తికొండ శాసనసభ్యులు కె.ఇ. శ్యామ్ కుమార్ అర్హులైన లబ్ధిదారులకు ముఖ్యమంత్రి సహాయ నిధి (సీఎంఆర్ఎఫ్) కింద రూ. 17 లక్షల విలువైన చెక్కులను పంపిణీ చేశారు.ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ కూటమి ప్రభుత్వం ప్రజా సంక్షేమమే లక్ష్యంగా పనిచేస్తోందని అన్నారు. ఆర్థిక ఇబ్బందులు ఎదుర్కొంటున్న పేద కుటుంబాలకు ముఖ్యమంత్రి సహాయ నిధి ఎంతో భరోసానిచ్చే పథకంగా నిలుస్తోందని పేర్కొన్నారు. అర్హులైన ప్రతి ఒక్కరికీ ప్రభుత్వ సంక్షేమ ఫలాలు చేరేలా ప్రభుత్వం చిత్తశుద్ధితో పనిచేస్తోందని తెలిపారు.ప్రజల కష్టసుఖాల్లో భాగస్వాములై ప్రతి అర్హ కుటుంబానికి ప్రభుత్వం అందించే సహాయాన్ని చేరవేయడమే తమ ప్రధాన లక్ష్యమని ఎమ్మెల్యే స్పష్టం చేశారు. ప్రజల ఆశయాలకు అనుగుణంగా అభివృద్ధి, సంక్షేమ కార్యక్రమాలను మరింత వేగవంతంగా అమలు చేస్తామని చెప్పారు.ఈ కార్యక్రమంలో ప్రజాప్రతినిధులు, పార్టీ నాయకులు, కార్యకర్తలు, అధికారులు, లబ్ధిదారులు పాల్గొన్నారు.

# మలేషియాలో ఘన వ్యర్థాల నిర్వహణ విధానాల అధ్యయనంలో మంత్రి నారాయణ

**రెండు రోజుల పర్యటన కోసం మలేషియా చేరుకున్న మంత్రి నారాయణ**

**కౌలాలంపూర్‌లోని భారత హైకమిషన్ కార్యాలయంలో మంత్రి కి ఘన స్వాగతం**



**అమరావతి/మలేషియా మన జనప్రగతి జూన్ 18:-** రాష్ట్రంలో ఘన వ్యర్థాల నిర్వహణను మరింత సమర్థవంతంగా తీర్చిదిద్దేందుకు పురపాలక శాఖ మంత్రి పొంగూరు నారాయణ రెండు రోజుల పర్యటన నిమిత్తం మలేషియా చేరుకున్నారు. కౌలాలంపూర్‌లోని భారత హైకమిషన్ కార్యాలయంలో అధికారులు మంత్రికి ఘన స్వాగతం పలికారు.ఈ సందర్భంగా మలేషియాలోని క్లాంగ్ పార్లమెంట్ సభ్యుడు గణపతిరావు, మంత్రి పప్పారాయుడు మంత్రి నారాయణను మర్యాదపూర్వకంగా కలుసుకుని పలు అంశాలపై చర్చించారు. అనంతరం మలేషియాలో ఘన వ్యర్థాల నిర్వహణ రంగంలో అమలవుతున్న ఆధునిక విధానాలను అధ్యయనం చేసే కార్యక్రమాన్ని మంత్రి ప్రారంభించారు.సెలంగార్ రాష్ట్రంలోని ఖజుదీ వేస్ట్ మేనేజ్‌మెంట్ సంస్థ కార్యాలయంలో మంత్రి నారాయణకు అక్కడి అధికారులు సమగ్ర ప్రజెంటేషన్ ఇచ్చారు. గృహాలు, వాణిజ్య సంస్థలు, పరిశ్రమల నుంచి ఉత్పత్తి అయ్యే ఘన వ్యర్థాలను సేకరించడం, రవాణా చేయడం, శాస్త్రీయ పద్ధతుల్లో నిర్వహించడం వంటి అంశాలను వివరించారు. ముఖ్యంగా వ్యర్థాల విభజన, సాంకేతిక వినియోగం, రీసైక్లింగ్ వ్యవస్థలు, ప్రజల భాగస్వామ్యంతో అమలు చేస్తున్న విధానాలపై మంత్రి ఆసక్తిగా తెలుసుకున్నారు.మధ్యాహ్నం మంత్రి నారాయణ క్షేత్రస్థాయిలో పలు వ్యర్థాల నిర్వహణ కేంద్రాలను సందర్శించారు. బయో మెడికల్ వేస్ట్, ఇండస్ట్రియల్ వేస్ట్, పౌల్ట్రీ వ్యర్థాల నిర్వహణ కోసం ఏర్పాటు చేసిన ప్రత్యేక ప్లాంట్ల పనితీరును పరిశీలించారు. వ్యర్థాల శుద్ధి, పర్యావరణ పరిరక్షణ, శక్తి ఉత్పత్తి, రీసైక్లింగ్ ప్రక్రియలపై అక్కడి నిపుణులతో చర్చించారు.అనంతరం సెన్విరో ఇండస్ట్రియల్ వేస్ట్ మేనేజ్‌మెంట్ ప్లాంట్ ను సందర్శించిన మంత్రి, ప్రమాదకర మరియు పారిశ్రామిక వ్యర్థాల నిర్వహణలో అనుసరిస్తున్న అత్యాధునిక సాంకేతిక విధానాలను పరిశీలించారు. పర్యావరణ పరిరక్షణతో పాటు ప్రజారోగ్య భద్రతకు ప్రాధాన్యత ఇస్తూ మలేషియా అమలు చేస్తున్న విధానాలను అధ్యయనం చేశారు.ఈ పర్యటనలో మున్సిపల్ శాఖ ముఖ్య కార్యదర్శి సురేష్ కుమార్ కూడా మంత్రితో పాటు పాల్గొన్నారు. మలేషియాలో అమలవుతున్న ఉత్తమ పద్ధతులను అధ్యయనం చేసి, వాటిలో రాష్ట్రానికి అనుకూలమైన విధానాలను ఆంధ్రప్రదేశ్‌లో అమలు చేసేందుకు చర్యలు తీసుకుంటామని మంత్రి నారాయణ తెలిపారు.ఘన వ్యర్థాల నిర్వహణలో మలేషియా సాధించిన పురోగతి, సాంకేతిక వినియోగం, సమర్థవంతమైన నిర్వహణ వ్యవస్థలు రాష్ట్రంలోని పట్టణ ప్రాంతాల పరిశుభ్రత, పర్యావరణ పరిరక్షణకు ఉపయోగపడతాయని మంత్రి పేర్కొన్నారు. దీంతో రాష్ట్రంలో ఆధునిక వ్యర్థాల నిర్వహణ వ్యవస్థల అభివృద్ధికి ఈ పర్యటన దోహదపడనుంది.

# ముత్తూట్ ఫైనాన్స్ ఇస్నాపూర్ బ్రాంచ్‌లో వినియోగదారుడికి ఇబ్బందులు

**పూర్తి రుణం చెల్లించినా ఖాతా క్లోజ్ కాక బంగారం విడుదలలో జాప్యం**

**పటాన్ చెరువు మన జనప్రగతి జూన్ 18:-** ఇస్నాపూర్ మున్సిపాలిటీ పరిధిలోని ముత్తూట్ ఫైనాన్స్ బ్రాంచ్‌లో ఓ వినియోగదారుడు గోల్డ్ లోన్‌కు సంబంధించిన మొత్తం బకాయి మొత్తాన్ని చెల్లించినప్పటికీ రుణ ఖాతా క్లోజ్ కాకపోవడంతో పాటు తాకట్టు పెట్టిన బంగారాన్ని కూడా తిరిగి అందించకపోవడంతో ఆందోళన వ్యక్తం చేస్తున్నారు.వినియోగదారుడు తెలిపిన వివరాల ప్రకారం, నిన్న గోల్డ్ లోన్‌కు సంబంధించిన మొత్తం బకాయిని పూర్తిగా చెల్లించారు. అయితే ఈరోజు వరకు రుణ ఖాతా క్లోజ్ కాకపోవడమే కాకుండా, తాకట్టు పెట్టిన బంగారం కూడా విడుదల చేయలేదని తెలిపారు.ఈ విషయమై బ్రాంచ్ అధికారులను సంప్రదించగా, బ్రాంచ్ మేనేజర్ ఇటీవల రాజీనామా చేసిన కారణంగా పూర్తి అధికారాలు అసిస్టెంట్ మేనేజర్‌కు ఇంకా బదిలీ కాలేదని సమాధానం ఇచ్చినట్లు సమాచారం. అదేవిధంగా, రుణ ఖాతా మూసివేతకు సంబంధించి ఐటీ విభాగం నుంచి ఆమోదం రావాల్సి ఉందని, సాంకేతిక సమస్య కారణంగా ప్రక్రియ ఆలస్యమవుతోందని అధికారులు తెలిపినట్లు వినియోగదారుడు పేర్కొన్నారు.సమస్య పరిష్కారంలో జాప్యం జరుగుతుండటంతో వినియోగదారుడు అసిస్టెంట్ మేనేజర్‌ను పలుమార్లు సంప్రదించి తన ఆందోళనను వ్యక్తం చేసినట్లు సమాచారం. అనంతరం వినియోగదారుడి విజ్ఞప్తి మేరకు, వ్యవస్థలో తలెత్తిన సాంకేతిక సమస్య కారణంగా రుణ ఖాతా క్లోజ్ ప్రక్రియ నిలిచిపోయిందని, సమస్య పరిష్కారమైన వెంటనే ఖాతాను క్లోజ్ చేసి తాకట్టు బంగారాన్ని విడుదల చేస్తామని పేర్కొంటూ ముత్తూట్ ఫైనాన్స్ యాజమాన్యం ఒక అభ్యర్థన పత్రాన్ని అందజేసినట్లు తెలిసింది.అయితే మొత్తం రుణం చెల్లించిన తర్వాత కూడా ఖాతా క్లోజ్ కాకపోవడం, బంగారం విడుదలలో జాప్యం జరగడం వల్ల వినియోగదారుడు తీవ్ర అసౌకర్యానికి గురవుతున్నారని స్థానికులు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. రుణం పూర్తిగా చెల్లించిన తర్వాత కూడా తాకట్టు బంగారం అందకపోవడం పట్ల వినియోగదారుడు అసంతృప్తి వ్యక్తం చేస్తూ, ఉన్నతాధికారులు వెంటనే జోక్యం చేసుకుని సమస్యను పరిష్కరించాలని కోరుతున్నారు.ఈ అంశంపై ముత్తూట్ ఫైనాన్స్ ఉన్నతాధికారులు స్పందించి, వినియోగదారుడికి న్యాయం చేయడంతో పాటు భవిష్యత్తులో ఇటువంటి సమస్యలు పునరావృతం కాకుండా తగిన చర్యలు తీసుకోవాలని స్థానిక ప్రజలు డిమాండ్ చేస్తున్నారు.




# హౌసింగ్ ఇనుప కడ్డీల మాయం కేసులో సమగ్ర విచారణకు రాచమల్లు డిమాండ్




**ప్రొద్దుటూరు స్టాఫ్ రిపోర్టర్ మన జనప్రగతి జూన్ 18:-**హౌసింగ్ శాఖకు చెందిన రూ. 1.70 కోట్ల విలువైన ఇనుప కడ్డీలు, నిర్మాణ సామగ్రి మాయమైన ఘటనపై సమగ్ర విచారణ జరిపి అసలు నిందితులను గుర్తించాలని మాజీ ఎమ్మెల్యే, వైఎస్సార్ కాంగ్రెస్ పార్టీ రాష్ట్ర అధికార ప్రతినిధి రాచమల్లు శివప్రసాద్ రెడ్డి డిమాండ్ చేశారు.గురువారం తన నివాసంలో నిర్వహించిన విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడుతూ, వైసీపీ ప్రభుత్వ హయాంలో ప్రొద్దుటూరు నియోజకవర్గంలో సుమారు 23 వేల మంది పేదలకు ఇంటి పట్టాలు పంపిణీ చేసి, ఒక్కో లబ్ధిదారునికి రూ. 1.80 లక్షల చొప్పున గృహ నిర్మాణ సహాయం అందించామని తెలిపారు. ఆ సమయంలో గృహ నిర్మాణ పనుల కోసం నిల్వ చేసిన సుమారు 268 టన్నుల ఇనుప కడ్డీలు, దాదాపు 20 లారీల సరుకు మాయమైందని పేర్కొన్నారు.ఈ ఘటనపై అప్పటి హౌసింగ్ ఉన్నతాధికారుల ఫిర్యాదు మేరకు పోలీసులు కేసు నమోదు చేసి ఏఈ సుబ్రహ్మణ్యంను అరెస్టు చేశారని గుర్తుచేశారు. గత ప్రభుత్వంలో రూరల్ ఏఈగా పనిచేసిన సుబ్రహ్మణ్యంకు కూటమి ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన తర్వాత ఇన్‌ఛార్జ్ డీఈ బాధ్యతలు అప్పగించారని ఆరోపించారు. ఈ వ్యవహారంలో అధికార పార్టీ నాయకుల పాత్రపై అనుమానాలు ఉన్నాయని, పోలీసులు కస్టడీలో విచారణ జరిపితే వాస్తవాలు వెలుగులోకి వస్తాయని అన్నారు. మాయమైన ఇనుప కడ్డీలను ముందుగా రికవరీ చేయాలని, హమాలీలు, మేస్త్రీలు, సంబంధిత అధికారులు, ఘటన జరిగిన సమయంలో అక్కడ ఉన్న వ్యక్తులందరినీ విచారించాలని కోరారు. కేసును పోలీసులు పూర్తిస్థాయిలో ఛేదించి నిజాలను ప్రజల ముందుకు తీసుకురావాలని డిమాండ్ చేశారు.ప్రొద్దుటూరులో గృహనిర్మాణ పనుల్లో అవకతవకలు జరిగాయని ఎమ్మెల్యే నంద్యాల వరదరాజుల రెడ్డి చేసిన వ్యాఖ్యలపై స్పందిస్తూ, అదే అంశంపై తాను కూడా సమగ్ర విచారణ కోరుతున్నట్లు చెప్పారు. లబ్ధిదారులు, గుర్తింపు పొందిన మరియు పొందని కాంట్రాక్టర్లు, సంబంధిత అధికారులను విచారించి నిధుల వినియోగం, బిల్లుల చెల్లింపులు, నిర్మాణ పనుల పురోగతిపై దర్యాప్తు జరపాలని డిమాండ్ చేశారు.జగనన్న కాలనీలు, ఎస్ఎస్ మాల్, డీఏడబ్ల్యూ కళాశాల వ్యవహారాలు సహా ప్రతి అంశాన్ని తనకు ఆపాదించడం సరికాదని పేర్కొన్న రాచమల్లు, నిజంగా అక్రమాలు జరిగాయని భావిస్తే ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు, మంత్రి నారా లోకేష్ దృష్టికి తీసుకెళ్లి పోలీసు, విజిలెన్స్, సిట్, సీఐడీ లేదా సీబీఐ విచారణ జరిపించాలని సవాల్ విసిరారు. తాను ఏ విచారణకైనా సిద్ధంగా ఉన్నానని, నిజాలు వెలుగులోకి రావడానికి అవసరమైన సహకారం అందిస్తానని స్పష్టం చేశారు.



# నగర ప్రజలకు అందుబాటులో ఆధార్ సేవలు

- **వై జంక్షన్‌లో కొత్త ఆధార్ సేవా కేంద్రం ప్రారంభం**
- **రోజుకు 300 మందికి సేవలు అందించనున్న కేంద్రం**

**కడప మన జనప్రగతి జూన్ 18:-**నగర ప్రజలకు ఆధార్ సేవలను మరింత చేరువ చేయాలనే ఉద్దేశంతో కడప నగరంలోని వై జంక్షన్ సర్కిల్ సమీపంలోని పాత సుబ్బిరెడ్డి కళాశాల వద్ద నూతన ఆధార్ సేవా కేంద్రాన్ని గురువారం ప్రారంభించారు. ఈ కేంద్రాన్ని ప్రభుత్వ విప్, కడప ఎమ్మెల్యే మాధవి రెడ్డి మరియు తెలుగుదేశం పార్టీ జోనల్ కోఆర్డినేటర్ శ్రీనివాసులు రెడ్డి ముఖ్య అతిథులుగా ప్రారంభించారు.యూఐడీఏఐ ప్రాజెక్ట్ మేనేజర్ షేక్ మహమ్మద్ జావేద్, బీఎల్ఎస్ ఇంటర్నేషనల్ క్లస్టర్ మేనేజర్ హరినాథ్, ఆపరేషన్ మేనేజర్ శశిరేఖ ఆధ్వర్యంలో జరిగిన ఈ కార్యక్రమంలో పలువురు నాయకులు, అధికారులు పాల్గొన్నారు.ఈ సందర్భంగా మాధవి రెడ్డి మాట్లాడుతూ ఆధార్ ప్రతి పౌరుడికి అత్యంత ముఖ్యమైన గుర్తింపు పత్రం అని తెలిపారు. ఆధార్‌లో తప్పులు ఉంటే డ్రైవింగ్ లైసెన్స్, ఓటరు గుర్తింపు కార్డు వంటి పలు సేవలు పొందడంలో ఇబ్బందులు ఎదురవుతాయని పేర్కొన్నారు. ప్రస్తుతం బ్యాంకులు, మీ సేవా కేంద్రాల్లో పరిమిత టోకెన్ల కారణంగా ప్రజలు ఇబ్బందులు పడుతున్న నేపథ్యంలో ఈ కొత్త కేంద్రం ఎంతో ఉపయోగపడుతుందన్నారు.నూతన ఆధార్ సేవా కేంద్రంలో రోజుకు సుమారు 300 మంది వరకు సేవలు పొందే అవకాశం ఉంటుందని, ఆధార్ నమోదు, సవరణలు, బయోమెట్రిక్ అప్‌డేట్‌లు తదితర సేవలను వేగంగా అందిస్తామని నిర్వాహకులు తెలిపారు.ఉదయం 9 గంటల నుంచి సాయంత్రం 6 గంటల వరకు కేంద్రం పనిచేస్తుందని చెప్పారు.కడప ప్రజలు ఆధార్ సంబంధిత పనుల కోసం హైదరాబాద్, విజయవాడ, బెంగళూరు, చెన్నై వంటి నగరాలకు వెళ్లాల్సిన అవసరం లేకుండా అన్ని రకాల సేవలను ఇక్కడే పొందవచ్చని వారు తెలిపారు. ఈ కేంద్రం యూఐడీఏఐ ప్రాంతీయ కార్యాలయం హైదరాబాద్‌తో అనుసంధానమై పనిచేస్తుందని వెల్లడించారు.ఈ కార్యక్రమంలో మాజీ కార్పొరేటర్ శివ కోటిరెడ్డి, మన్సూర్ అలీ ఖాన్, చిట్టిబోయిన సుబ్బరాయుడు యాదవ్, పని భూషణ్ రెడ్డి, కార్యాలయ సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

# కడపలో కూటమి రెండేళ్ల పాలన విజయోత్సవ సభ



**• ఐదుగురు పిల్లలున్నా తల్లికి వందనం • ప్రతిపక్షాలకూ వర్తిస్తున్న స్త్రీ శక్తి ఉచిత బస్సు ప్రయాణం • అరటి రైతులకు తక్షణ ఇన్‌పుట్ సబ్సిడీ • 35 రోజుల పాటు ప్రజల్లోకి టీడీపీ • సమస్యల పరిష్కారానికి ప్రత్యేక నిధులు • హామీలన్నీ నెరవేర్చాం • పులివెందుల నియోజకవర్గం టిడిపి ఇంచార్జ్ బీటెక్ రవి**

**పులివెందుల అర్బన్ మన జనప్రగతి జూన్ 18:** కూటమి ప్రభుత్వం రెండేళ్ల పాలన పూర్తి చేసుకున్న సందర్భంగా కడప లో పుత్తా ఎస్టేట్‌లో భారీ విజయోత్సవ బహిరంగ సభ నిర్వహించారు. ఈ సభలో పాల్గొన్న కూటమి నాయకుడు,మాజీ ఎమ్మెల్సీ బీటెక్ రవి మాట్లాడుతూ గత రెండేళ్లలో ప్రజలకు ఇచ్చిన ప్రతి హామీని కూటమి ప్రభుత్వం అత్యంత ప్రతిష్టాత్మకంగా నెరవేర్చిందని స్పష్టం చేశారు. ఈ సందర్భంగా గత ప్రభుత్వ వైఫల్యాలను ఎండగడుతూ,ప్రస్తుత ప్రభుత్వ అభివృద్ధి,సంక్షేమ పథకాలను ఆయన వివరించారు. గత వైఎస్సార్సీపీ ప్రభుత్వంలో అమ్మ ఒడి పథకం కింద ఒక కుటుంబంలో ఎంతమంది పిల్లలున్నా కేవలం ఒక్కరికే అరకొరగా లబ్ధి చేకూర్చారని బీటెక్ రవి విమర్శించారు. కానీ,ప్రస్తుత కూటమి ప్రభుత్వం తల్లికి వందనం పథకం ద్వారా బడికి వెళ్లే ప్రతి బిడ్డకూ ఆర్థిక సాయం అందిస్తోందని తెలిపారు. ఉదాహరణకు వేంపల్లెలో ఒక తల్లికి ఐదుగురు పిల్లలున్నా, ఐదుగురికీ ఈ పథకాన్ని వర్తింపజేసి కూటమి ప్రభుత్వం తన చిత్తశుద్ధిని నిరూపించుకుందని ఆయన పేర్కొన్నారు. స్త్రీ శక్తి పథకం ద్వారా రాష్ట్రంలోని మహిళలందరికీ ఆర్టీసీ బస్సుల్లో ఉచిత ప్రయాణ సౌకర్యం కల్పిస్తున్నాశీ అని ప్రతిపక్ష పార్టీల కుటుంబ సభ్యులు కూడా ఈ ఉచిత ప్రయాణాన్ని సంతోషంగా వినియోగించుకుంటున్నారో లేదో ఒకసారి గమనించాలన్నారు. జిల్లా కలెక్టర్ సహకారంతో జిల్లాలోని ప్రతిచోటా స్మార్ట్ కిచెన్ లు ఏర్పాటు చేయాలని నిర్ణయించినట్లు ఆయన వెల్లడించారు. వీటికి పీ4 మోడల్,రాజ్యసభ సభ్యుల నిధులు,మరియు వివిధ ఫ్యాక్టరీల సీఎస్ఆర్ ఫండ్స్ ద్వారా నిధులు సమకూర్చనున్నట్లు వివరించారు. ఇటీవల పులివెందుల ప్రాంతంలో గాలివానల కారణంగా అరటి తోటలు దెబ్బతిన్నప్పుడు రైతులు ఫోన్ చేసి అడగకముందే జిల్లా కలెక్టర్ తక్షణమే స్పందించారని బీటెక్ రవి కొనియాడారు. అధికారులను క్షేత్రస్థాయికి పంపి,రైతులకు ఇన్‌పుట్ సబ్సిడీ (నష్టపరిహారం) వేగంగా అందేలా చర్యలు తీసుకున్నారని ప్రశంసించారు. జిల్లాలో ఎక్కడా ఎలాంటి కక్ష సాధింపు రాజకీయాలకు తావులేదని,ప్రతిపక్ష నేతలను ఇబ్బంది పెట్టిన దాఖలాలు లేవని స్పష్టం చేశారు. లా అండ్ ఆర్డర్ విషయంలో జిల్లా ఎస్పీ అత్యంత కఠినంగా,నిజాయితీగా వ్యవహరిస్తూ శాంతిభద్రతలను కాపాడుతున్నారని తెలిపారు. జిల్లా ఇన్‌ఛార్జ్ మంత్రి,స్థానిక నాయకుల ప్రత్యేక కృషితో రూ. 9 కోట్లు వెచ్చించి బీసీ హాస్టల్‌ను ఆధునీకరించామని బీటెక్ రవి సంతోషం వ్యక్తం చేశారు. దీనివల్ల ప్రస్తుతం 600 మంది పేద విద్యార్థులు అక్కడ ఉంటూ ప్రశాంతంగా చదువుకోగలుగుతున్నారని చెప్పారు. రాబోయే 30-35 రోజుల పాటు తెలుగుదేశం పార్టీ ఆధ్వర్యంలో ప్రజల్లోకి వెళ్లే కార్యక్రమం ఉందని ఆయన తెలిపారు. ఈ పర్యటనల్లో ప్రజలు కోరే అత్యవసరమైన బోర్లు,డ్రైనేజీ సమస్యల పరిష్కారానికి స్పెషల్ డెవలప్‌మెంట్ ఫండ్ లేదా డీఎంఎఫ్ నిధుల నుండి రూ. 1 నుండి 2 కోట్లు కేటాయించాలని వేదికపై ఉన్న మంత్రిని,కలెక్టర్‌ను కోరారు. పులి వెందుల ఎమ్మెల్యే (జగన్ మోహన్ రెడ్డి) ఎలాగూ స్థానిక సమస్యలపై స్పందించరు కాబట్టి,ఇక్కడి అభివృద్ధి బాధ్యతను ఇన్‌ఛార్జ్ మంత్రే తీసుకోవాలని కోరగా అభివృద్ధి పనులన్నింటికీ నిధులు ఇస్తామని మంత్రి వేదికపై నుంచే హామీ ఇచ్చారని రవి ప్రకటించారు. ప్రజల్లోకి వెళ్ళినప్పుడు పెన్షన్ల పంపిణీకి సంబంధించి మంత్రి లోకేష్ బాబు స్పష్టమైన దిశానిర్దేశం చేశారని గుర్తుచేశారు. చివరగా వైఎస్సార్సీపీ అధినేత జగన్ మోహన్ రెడ్డిపై బీటెక్ రవి తీవ్రస్థాయిలో ధ్వజమెత్తారు. సొంత తల్లికి,చెల్లికి కనీసం ఏమీ చేయలేని వ్యక్తివి నువ్వు ఈ రాష్ట్రానికి,ఇక్కడి ప్రజలకు ఇంకేం చేస్తావు జగన్? అంటూ ఆయన ఎద్దేవా చేశారు. కూటమి ప్రభుత్వ ం ప్రజా సంక్షేమమే ధ్యేయంగా ముందుకు సాగుతుందని స్పష్టం చేశారు.

# రెండేళ్ల పాలనలో అభివృద్ధి, సంక్షేమంలో కాకినాడ జిల్లా ముందంజ

**"రెండేళ్ల నమ్మకం - అభివృద్ధి - సంక్షేమం" విజయోత్సవ సభ ఘనంగా నిర్వహణ**

**ప్రభుత్వ పథకాల అమలుతో ప్రజల విశ్వాసం పొందామన్న కూటమి నేతలు,కలెక్టర్ హరేంధిర ప్రసాద్**





**కాకినాడ మన జనప్రగతి జూన్ 18:**-రాష్ట్రంలో కూటమి ప్రభుత్వం ఏర్పడి రెండేళ్లు పూర్తయిన సందర్భంగా నిర్వహించిన విజయోత్సవ సభలో పలువురు నాయకులు మాట్లాడుతూ, అభివృద్ధి మరియు సంక్షేమ కార్యక్రమాల అమలులో కాకినాడ జిల్లా రాష్ట్రంలో అగ్రస్థానంలో నిలిచిందని పేర్కొన్నారు. కాకినాడలోని సూర్యకళా మందిరంలో గురువారం "రెండేళ్ల నమ్మకం - అభివృద్ధి - సంక్షేమం" విజయోత్సవ సభను ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమంలో టీడీపీ, జనసేన, బీజేపీ పార్టీలకు చెందిన ఎంపీలు, ఎమ్మెల్సీలు, ఎమ్మెల్యేలు, కార్పొరేషన్ చైర్మన్లు, ప్రజాప్రతినిధులు, కార్యకర్తలు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు. సభను జ్యోతి ప్రజ్వలనతో ప్రారంభించారు. కాకినాడ సిటీ ఎమ్మెల్యే వనమాడి వెంకటేశ్వరరావు (కొండబాబు) అధ్యక్షత వహించగా, జిల్లా కలెక్టర్ ఎం.ఎన్. హరేంధిర ప్రసాద్ ముఖ్య అతిథిగా హాజరయ్యారు. ఈ సందర్భంగా పలువురు నాయకులు మాట్లాడుతూ, గత రెండేళ్లలో కూటమి ప్రభుత్వం అనేక అభివృద్ధి, సంక్షేమ కార్యక్రమాలను సమర్థవంతంగా అమలు చేసి ప్రజలకు చేరవేసిందన్నారు. దెబ్బతిన్న ఆర్థిక వ్యవస్థను గాడిలో పెట్టి పారదర్శక పాలన అందించిందని, రాష్ట్రంలో ప్రశాంత వాతావరణాన్ని నెలకొల్పిందని పేర్కొన్నారు. త్వరలో జరగనున్న స్థానిక సంస్థల ఎన్నికల్లో కూటమి అభ్యర్థులను భారీ మెజారిటీతో గెలిపించాలని పిలుపునిచ్చారు. జిల్లా కలెక్టర్ హరేంధిర ప్రసాద్ మాట్లాడుతూ, ప్రభుత్వం అన్ని రంగాల్లో అభివృద్ధి సాధించిందన్నారు. "తల్లికి వందనం" పథకం ద్వారా జిల్లాలో 2.50 లక్షల మంది విద్యార్థులకు రూ. 364 కోట్లు, "దీపం" పథకం కింద 17.05 లక్షల మందికి గ్యాస్ సిలిండర్లపై రూ. 146 కోట్ల సబ్సిడీ అందించినట్లు తెలిపారు. అలాగే స్త్రీ శక్తి, దివ్యాంగ శక్తి, అన్నదాత సుఖీభవ, ఎన్టీఆర్ భరోసా, మత్స్యకార సేవ, ఆటోనగర్ సేవ వంటి పథకాలను విజయవం తంగా అమలు చేసినట్లు వివరించారు .అభివృద్ధి, సంక్షేమ కార్యక్రమాల ద్వారా కాకినాడ జిల్లా ప్రజల విశ్వాసాన్ని ప్రభుత్వం పొందిందని కలెక్టర్ పేర్కొన్నారు. కార్యక్రమం ముగింపులో కాకినాడ ఆర్డీవో ఎస్. మల్లిబాబు వందన సమర్పణ చేశారు. ఈ కార్యక్రమంలో ఎంపీలు సానా సతీష్ బాబు, తంగెళ్ల ఉదయ్ శ్రీనివాస్, ఎమ్మెల్సీలు కర్రి పద్మశ్రీ, పేరాబత్తుల రాజశేఖర్, ఎమ్మెల్యేలు పంతం వెంకటేశ్వరరావు (నానాజీ), జ్యోతుల వెంకట అప్పారావు (నెహ్రూ), వరుపుల సత్యప్రభ, యనమల దివ్య, సివిల్ సప్లైస్ కార్పొరేషన్ చైర్మన్ తోట సుధీర్, టీడీపీ జిల్లా అధ్యక్షుడు జ్యోతుల నవీన్ కుమార్, బీజేపీ జిల్లా అధ్యక్షుడు బిక్కిన విశ్వేశ్వరరావులు పాల్గొన్నారు.

# ఎరువుల దుకాణంలో విజిలెన్స్ అధికారుల తనిఖీలు

**- రూ 4.41 లక్షల విలువైన విక్రయాల నిలిపివేత**




**సింహాద్రిపురం మన జనప్రగతి జూన్ 18:**- సింహాద్రిపురం మండల కేంద్రంలో కడప విజిలెన్స్ అధికారులు ఎరువుల దుకాణాలను ఆకస్మికంగా తనిఖీ చేశారు. ఈ తనిఖీల్లో భాగంగా స్థానిక జయలక్ష్మి ఎరువుల దుకాణం లో అధికారులు విస్తృతంగా పరిశీలన జరిపారు. ఈ తనిఖీల్లో ఎరువులకు సంబంధించిన నాలుగు ఫారం ఓ ల గడువు ముగిసినట్లు అధికారులు గుర్తించారు. నిబంధనల ఉల్లంఘన కారణంగా రెండు రకాల వాటర్ సాలబుల్ (నీటిలో కరిగే) ఎరువుల అమ్మకాలను తక్షణమే నిలుపుదల చేస్తూ అధికారులు ఉత్తర్వులు జారీ చేశారు. నిలిపివేసిన ఈ ఎరువుల మొత్తం విలువ సుమారు రూ 4,41,000/- (నాలుగు లక్షల నలభై ఒక్క వేలు) ఉంటుందని విజిలెన్స్ అధికారులు ఒక ప్రకటనలో తెలిపారు. నిబంధనలు పాటించనందుకు గాను సదరు దుకాణంపై 6ఎ కేసు నమోదు చేసినట్లు విజిలెన్స్ అధికారులు వెల్లడించారు. ఈ ఆకస్మిక తనిఖీలలో కడప విజిలెన్స్ అధికారులతో పాటు ఏ.ఓ.రామంజుల రెడ్డి కూడా పాల్గొన్నారు.

# బోలె వార్డులో ఫుట్‌పాత్‌ల ఆక్రమణల తొలగింపు

**ట్రాఫిక్ నియంత్రణకు మున్సిపల్,పోలీస్ శాఖల సంయుక్త చర్యలు**

**ఫుట్‌పాత్‌లు ఆక్రమిస్తే కఠిన చర్యలు మున్సిపల్ కమిషనర్,ట్రాఫిక్ సీఐ హెచ్చరిక**





**పులివెందుల అర్బన్ మన జనప్రగతి జూన్ 18:** పులివెందుల పట్టణంలో ట్రాఫిక్ నియంత్రణ,ప్రజా రక్షణే ధ్యేయంగా అధికారులు కఠిన చర్యలు చేపట్టారు. జిల్లాఎస్.పి. షెల్కే నచికేత్ విశ్వనాథ్ గారి ఆదేశాల మేరకు పులివెందుల డి.ఎస్.పి మురళి సూచనలతో గురువారం పట్టణంలోని బోలె వార్డులో ఫుట్‌పాత్‌లపై ఉన్న ఆక్రమణలను అధికారులు విజయవంతంగా తొలగించారు. మున్సిపల్ కమిషనర్ మునికుమార్,ట్రాఫిక్ ఇన్‌స్పెక్టర్ ప్రసాదరావు తమ సిబ్బందితో కలిసి క్షేత్రస్థాయిలో పర్యటించి,ప్రజల సౌకర్యార్థం నిర్మించిన ఫుట్‌పాత్‌లను ఆక్రమించి ఏర్పాటు చేసిన షాపులను తొలగించారు. ఆక్రమణల తొలగింపు అనంతరం సదరు షాపుల యజమానులను పిలిపించి అధికారులు కౌన్సిలింగ్ నిర్వహించారు. ఈ సందర్భంగా మున్సిపల్ కమిషనర్ మరియు సి.ఐ.మాట్లాడుతూ రోడ్డు భద్రతా నియమాలలో భాగంగా పాదాచారుల భద్రతను దృష్టిలో ఉంచుకునే ఈ ముమ్మర చర్యలు చేపట్టామని తెలిపారు. పాదాచారులకు,వాహన చోదకులకు ఆటంకం కలిగిస్తూ ఫుట్‌పాత్‌లను ఆక్రమిస్తే చూస్తూ ఊరుకునేది లేదని,నిబంధనలు ఉల్లంఘించే వారిపై చట్టపరంగా కఠిన చర్యలు తీసుకుంటామని హెచ్చరించారు. పులివెందుల పట్టణాన్ని సురక్షితంగా,ట్రాఫిక్ రహితంగా మార్చేందుకు వ్యాపారస్తులు,వాహన చోదకులు,ప్రజలు పూర్తి స్థాయిలో సహకరించాలని వారు పిలుపునిచ్చారు. పట్టణంలో ఇకపై కూడా ఆక్రమణల నియంత్రణకు ముమ్మర తనిఖీలు కొనసాగుతాయని అధికారులు స్పష్టం చేశారు.

# బ్రాహ్మణపల్లె హైస్కూల్లో ప్రతిభావంతుడైన విద్యార్థికి ఘన సత్కారం,నగదు ప్రోత్సాహకం





**పులివెందుల అర్బన్ మన జనప్రగతి జూన్ 18:** పులివెందుల మున్సిపాలిటీ పరిధిలోని బ్రాహ్మణపల్లి జిల్లా పరిషత్ హైస్కూల్‌లో పదో తరగతి పరీక్షల్లో అత్యుత్తమ ప్రతిభ కనబరిచిన విద్యార్థికి ఘన సత్కారం మరియు నగదు ప్రోత్సాహక కార్యక్రమం నిర్వహించారు. ఈ ఏడాది పదో తరగతి ఫలితాల్లో రామట్లపల్లెకు చెందిన లోమడ యజ్ఞేశ్ యాదవ్ అనే విద్యార్థి 575 మార్కులు సాధించి స్కూల్ టాపర్‌గా నిలవడమే కాకుండా, ప్రతిష్టాత్మకమైన ట్రిపుల్ ఐటీ లో సీటు సాధించాడు. ఈ సందర్భంగా పాఠశాల ఆవరణలో ఏర్పాటు చేసిన అభినందన సభలో విద్యార్థిని,అతని మాతృమూర్తిని ఉపాధ్యాయ బృందం దుశ్శాలువాతో ఘనంగా సత్కరించింది. ఈ సందర్భంగా పాఠశాల ప్రధానోపాధ్యాయురాలు మార్తమ్మ మాట్లాడుతూ నేటి అత్యుత్తమ విద్యార్థులే రేపటి దేశ ప్రగతికి దశాదిశా నిర్దేశకులు అని దేశ భవిష్యత్తు పార్లమెంటులో కాదు,పాఠశాలల గదుల్లోనే నిర్మితమవుతుందని గ్రామీణ ప్రాంతాల్లో ఎంతో నైపుణ్యం గల విద్యార్థులు ఉన్నారని కొనియాడారు. సుశిక్షితులైన ఉపాధ్యాయులు వారి ప్రతిభకు సానపెడితే అబ్దుల్ కలాం లాంటి శాస్త్రవేత్తలు,మోక్షగుండం విశ్వేశ్వరయ్య లాంటి ఇంజనీర్లు, సివిల్ సర్వీసెస్ అధికారులు వెలుగులోకి వస్తారని ఆమె ఆశాభావం వ్యక్తం చేశారు. ఇలాంటి ప్రతిభావంతులను సత్కరించడం ద్వారా మిగతా విద్యార్థులకు కూడా ఎంతో స్ఫూర్తి లభిస్తుందని పేర్కొన్నారు. మండల వ్యాప్తంగా బ్రాహ్మణపల్లె హైస్కూల్ పేరుప్రఖ్యాతులను నిలబెట్టిన యజ్ఞేశ్ యాదవ్‌కు పాఠశాల బయాలజీ ఉపాధ్యాయుడు అన్నారెడ్డి సుధాకర్ రెడ్డి,ప్రాథమిక పాఠశాల ఉపాధ్యాయుడు ఇమ్మానుయేల్ కలిసి నగదు ప్రోత్సాహక బహుమతిని అందజేసి అభినందించారు. ఈ అభినందన సభలో విద్యార్థులు, ఉపాధ్యాయులు పెద్ద సంఖ్యలో పాల్గొని యజ్ఞేశ్‌కు శుభాకాంక్షలు తెలిపారు. ఈ కా ర్య క్ర మం లో మా ర్త మ్మ (ప్రధానోపాధ్యాయురాలు)ఉపాధ్యాయులు ప్రకాష్ రెడ్డి, సుధాకర్ రెడ్డి,నాగయ్య, రామాంజనేయరెడ్డి,విజయ్ కుమార్ రెడ్డి,నాగ రవీంద్రారెడ్డి,రఘునాథ రెడ్డి,ఖేల్ కర్,ఇమ్మానుయేల్,వనిత మరియు పాఠశాల విద్యార్థులు తదితరులు పాల్గొన్నారు.

# అతిసార డయేరియా వ్యాధి నివారణపై ప్రజలకు అవగాహన

**బొమ్మనహాల్ మన జనప్రగతి జూన్ 18:**-మండల పరిధిలో బండూరు సచివాలయం పరిధిలోని దేవగిరి గ్రామంలో అతిసార డయేరియా వ్యాధి పై ప్రజలకు అవగాహన కార్యక్రమం నిర్వహించారు. ఈ సంధర్భంగా ఆరోగ్య కార్యకర్త గోవర్ధన్ మాట్లాడుతూ..ప్రస్తుత వర్షాకాలం నేపథ్యంలో అతిసార వ్యాధులు ప్రబలకుండా తీసుకోవాల్సిన జాగ్రత్తలపై మరియు కలుషితమైన ఆహారంపై నీరు తీసుకోకుండా వేడి ఆహారం, కాచి చల్లార్చిన నీటిని మాత్రమే తాగాలని సూచించారు,అలాగే మలమూత్ర విసర్జన అనంతరం, భోజనం చేసే ముందు చేతులను శుభ్రంగా కడుక్కోవాలని,వండిన ఆహారంపై ఈగలు వాలకుండా పాత్రలను మూతలు లేదా శుభ్రమైన వస్త్రంతో కప్పి ఉంచాలని తెలిపారు,ఈ కార్యక్రమంలో ఆరోగ్య కార్యకర్త గోవర్ధన్,అంగన్‌వాడీ కార్యకర్త శైలజమ్మ,ఆశా కార్యకర్తలు శ్రావణి, లక్ష్మీదేవి,వీఆర్ఏ మారుతి మరియు గ్రామస్తులు పాల్గొన్నారు.

మన జనప్రగతి
తెలుగు దినపత్రిక

19 - 06 - 2026

# కడపను ఇంధన, పారిశ్రామిక హబ్‌గా తీర్చిదిద్దుతాం



**రూ.1.07 లక్షల కోట్ల పెట్టుబడులు..**
**వేలాది ఉద్యోగాలకు మార్గం**

**యువత, మహిళలు, రైతుల అభ్యున్నతే ప్రభుత్వ లక్ష్యం: జిల్లా ఇన్‌చార్జి మంత్రి ఎస్. సవిత**

**కడప మన జనప్రగతి జూన్ 18:–** రాష్ట్ర అభివృద్ధి,పారిశ్రామిక ప్రగతి, ఉపాధి కల్పనకు ప్రభుత్వం అత్యంత ప్రాధాన్యత ఇస్తోందని జిల్లా ఇన్‌చార్జి మంత్రి ఎస్. సవిత అన్నారు. కడప జిల్లా లో నిర్వహించిన అభివృద్ధి కార్యక్రమంలో జిల్లా ఇంచార్జి మంత్రి మాట్లాడుతూ రాయలసీమ ప్రాంతాన్ని ముఖ్యంగా కడప జిల్లాను పునరుత్పాదక ఇంధన, పారిశ్రామిక రంగాలకు కేంద్రంగా తీర్చిదిద్దే దిశగా ప్రభుత్వం చర్యలు చేపట్టిందని తెలిపారు.ఎన్డీఏ కూటమి ప్రభుత్వం అధికారంలోకి వచ్చి రెండేళ్లు పూర్తయిన సందర్భంగా.. గురువారం కడప నగరంలోని పుత్తా ఎస్టేట్ లో ఘనంగా ప్రారంభం అయిన “రాష్ట్రంలో రెండేళ్ల నమ్మకం – అభివృద్ధి – సంక్షేమం“ విజయోత్సవ సభ.. ఘనంగా జరిగింది. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా రాష్ట్ర బీసీ సంక్షేమ, చేనేత, జౌళి పరిశ్రమల శాఖ మంత్రి మరియు జిల్లా ఇన్చార్జి మంత్రి ఎస్. సవిత తోపాటు జిల్లా కలెక్టర్ డాక్టర్ శ్రీధర్ చెరుకూరి, జిల్లా ఎస్పీ సెల్కే నచికేత్ విశ్వనాథ్ లు హాజరయ్యారు. వారితో పాటు జిల్లా ప్రజాప్రతినిధులు ప్రభుత్వ విప్ లు, కడప, జమ్మలమడుగు ఎమ్మెల్యేలు సి. ఆదినారాయణ రెడ్డి, ఆర్.మాధవి రెడ్డి, మైదుకూరు ఎమ్మెల్యే పుట్టా సుధాకర్ యాదవ్, ప్రొద్దుటూరు ఎమ్మెల్యే నంద్యాల వరదరాజుల రెడ్డి, కమలాపురం ఎమ్మెల్యే పుత్త కృష్ణ చైతన్య రెడ్డి, జిల్లా జాయింట్ కలెక్టర్ డా. నిధి మీన, కడప నగర కమీషనర్ హెచ్.ఎస్. భావన హాజరయ్యారు.ఈ సందర్భంగా మంత్రి మాట్లాడుతూ.. ప్రపంచవ్యాప్తంగా సౌర, వాయు విద్యుత్ వంటి పునరుత్పాదక ఇంధన వనరుల వినియోగం పెరుగుతున్న నేపథ్యంలో కడప జిల్లాలో భారీ స్థాయిలో సోలార్, పంప్డ్ స్టోరేజ్ ప్రాజెక్టులు అమలవుతున్నాయని మంత్రి పేర్కొన్నారు.జిల్లాలో సుమారు 4,500 మెగావాట్ల సామర్థ్యంతో సోలార్ విద్యుత్ ప్రాజెక్టులు వివిధ దశల్లో ఉండగా, ఇప్పటికే 1,100 మెగావాట్లకు పైగా విద్యుత్ ఉత్పత్తి యూనిట్లు గ్రిడ్‌కు అనుసంధానమయ్యాయని తెలిపారు. ఈ ప్రాజెక్టుల ద్వారా రూ.1.07 లక్షల కోట్లకు పైగా పెట్టుబడులు జిల్లాకు రానుండటంతో పాటు వేలాది ప్రత్యక్ష, పరోక్ష ఉద్యోగాలు సృష్టించబడతాయని చెప్పారు.యువత భవిష్యత్తును దృష్టిలో ఉంచుకుని ప్రభుత్వం ప్రత్యేక స్కిల్ డెవలప్‌మెంట్ కార్యక్రమాలు అమలు చేస్తోందన్నారు. పరిశ్రమల అవసరాలకు అనుగుణంగా నైపుణ్య శిక్షణలు అందించి స్థానిక యువతకు ఉపాధి అవకాశాలు కల్పించడమే లక్ష్యమని వివరించారు. ఉద్యోగాల కోసం ఇతర ప్రాంతాలకు వలస వెళ్లాల్సిన అవసరం లేకుండా జిల్లాలోనే అవకాశాలు సృష్టిస్తున్నామని పేర్కొన్నారు.విద్యా రంగంలో ప్రభుత్వ పాఠశాలల అభివృద్ధికి ప్రత్యేక ప్రాధాన్యత ఇస్తున్నామని మంత్రి తెలిపారు. నాడు–నేడు కార్యక్రమం ద్వారా పాఠశాలల్లో మౌలిక సదుపాయాలు మెరుగుపరిచామని, మరుగుదొడ్లు, తాగునీటి వసతులు, తరగతి గదుల ఆధునీకరణ వంటి పనులు చేపట్టామని తెలిపారు.ప్రతి విద్యార్థికి నాణ్యమైన విద్య అందేలా ప్రభుత్వం కట్టుబడి ఉందన్నారు.రాష్ట్ర,దేశ అభివృద్ధిలో యువత కీలక పాత్ర పోషించాలని మంత్రి పిలుపునిచ్చారు.ప్రధానమంత్రి నరేంద్ర మోదీ నాయకత్వం లో దేశం అన్ని రంగాల్లో పురోగమిస్తోందని,మహిళా సాధికారత,యువత అభ్యున్నతి, రైతుల సంక్షేమం కోసం అనేక కార్యక్రమాలు అమలు అవుతున్నాయని పేర్కొన్నారు.అభివృద్ధి ఫలాలు సమాజంలోని ప్రతి వర్గానికీ చేరేలా కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు సమన్వయంతో పనిచేస్తున్నాయని తెలిపారు.మౌలిక వసతుల అభివృద్ధిలో భాగంగా జిల్లాలో రోడ్లు, రైల్వే కనెక్టివిటీ విస్తరణకు ప్రాధాన్యత ఇస్తున్నామని మంత్రి వెల్లడించారు. సుమారు 500 కిలోమీటర్లకు పైగా రహదారి అభివృద్ధి పనులు కొనసాగుతుండగా, వాటి కోసం రూ.18 వేల కోట్లకు పైగా వ్యయం ప్రతిపాదించబడిందని చెప్పారు. ఈ ప్రాజెక్టులు పూర్తయితే కడప నుంచి హైదరాబాద్, బెంగళూరు, చెన్నై వంటి ప్రధాన నగరాలకు ప్రయాణ సమయం గణనీయంగా తగ్గుతుందని పేర్కొన్నారు.పండుగలు,సంప్రదాయాలు భారతీయ సంస్కృతికి ప్రతీకలని మంత్రి సవిత అన్నారు.మన పెద్దలు అందించిన విలువలు, ఆచారాలను భావితరాలకు అందించాల్సిన బాధ్యత ప్రతి ఒక్కరిపై ఉందన్నారు. పండుగలు ప్రజల్లో ఐక్యత, సామరస్యాన్ని పెంపొందిస్తాయని, యువత సంస్కృతి పరిరక్షణలో ముందుండాలని పిలుపునిచ్చారు.ప్రజల ఆకాంక్షలకు అనుగుణంగా అభివృద్ధి కార్యక్రమాలు అమలు చేస్తూ కడప జిల్లాను రాష్ట్రంలోనే ప్రముఖ పెట్టుబడుల గమ్యస్థానంగా, పారిశ్రామిక కేంద్రంగా తీర్చిదిద్దేందుకు ప్రభుత్వం కట్టుబడి ఉందని మంత్రి స్పష్టం చేశారు. ప్రజల సహకారంతోనే అభివృద్ధి సాధ్యమవుతుందని, చివరికి నిజాయితీ, పారదర్శకత, అభివృద్ధే విజయం సాధిస్తాయని ఆమె పేర్కొన్నారు.ఈ కార్యక్రమంలో పలు రాష్ట్ర అభివృద్ధి కార్పొరేషన్లకు చెందిన జిల్లా నాయకులు, వివిధ సంక్షేమ శాఖల అధికారులు పలువురు జిల్లాకు చెందిన ప్రజాప్రతినిధులు, ఎన్డీఏ కూటమి నాయకులు తది తరులు హాజరయ్యారు.

# కడప జిల్లాలో రూ.1.07 లక్షల కోట్ల పెట్టుబడులు

**వేలాది ఉద్యోగాలకు మార్గం**
**పునరుత్పాదక ఇంధన రంగంలో**
**రాష్ట్రంలోనే ముందంజలో కడప జిల్లా:**
**జిల్లా కలెక్టర్ డా. శ్రీధర్ చెరుకూరి**

**కడప మన జనప్రగతి జూన్ 18:–** పునరుత్పాదక ఇంధన రంగం లో కడప జిల్లా వేగంగా అభివృద్ధి చెందుతూ రాష్ట్రం లోనే కీలక కేంద్రంగా మారుతోందని జిల్లా కలెక్టర్ డాక్టర్ శ్రీధర్ చెరుకూరి తెలిపారు. ఎన్డీఏ కూటమి ప్రభుత్వం అధికారంలోకి వచ్చి రెండేళ్లు పూర్తయిన సందర్భంగా.. గురువారం కడప నగరంలోని పుత్తా ఎస్టేట్ లో “రాష్ట్రంలో రెండేళ్ల నమ్మకం – అభివృద్ధి – సంక్షేమం“ విజయోత్సవ సభ.. ఘనంగా జరిగింది. ఈ కార్యక్రమంలో జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ... జిల్లాలో ప్రస్తుతం సుమారు 4.5 మెగావాట్లు (4,500 మెగావాట్లు) సోలార్ విద్యుత్ ఉత్పత్తి సామర్థ్యం కలిగిన ప్రాజెక్టులు వివిధ దశల్లో ఉన్నాయని వెల్లడించారు.జిల్లాలో ప్రతిపాదిత పంప్డ్ స్టోరేజ్ హైడ్రో పవర్ ప్రాజెక్టులు మరియు సోలార్ విద్యుత్ ప్రాజెక్టుల ద్వారా సుమారు రూ.1.07 లక్షల కోట్ల పెట్టుబడులు రానున్నాయని తెలిపారు. ఈ ప్రాజెక్టుల ద్వారా ప్రత్యక్ష, పరోక్షంగా వేలాది ఉద్యోగ అవకాశాలు కల్పించబడనున్నాయని చెప్పారు.ఇప్పటికే సుమారు



1,100 మెగావాట్లకు పైగా విద్యుత్ ఉత్పత్తి యూనిట్లు గ్రిడ్‌కు అనుసంధానమయ్యాయని, మరిన్ని ప్రాజెక్టులు త్వరలో ఉత్పత్తి ప్రారంభించనున్నాయని వివరించారు. పునరుత్పాదక ఇంధన రంగం అభివృద్ధితో పాటు జిల్లాలో పారిశ్రామికీకరణకు కూడా ఊతం లభిస్తోందన్నారు.యువతకు ఉద్యోగ అవకాశాలు పెంచేందుకు ప్రభుత్వం ప్రత్యేకంగా స్కిల్ డెవలప్‌మెంట్ కార్యక్రమాలు అమలు చేస్తోందని కలెక్టర్ తెలిపారు. పరిశ్రమల అవసరాలకు అనుగుణంగా శిక్షణ అందించి స్థానిక యువతను ఉపాధికి సిద్ధం చేస్తున్నామని చెప్పారు.మౌలిక వసతుల అభివృద్ధిలో భాగంగా జిల్లాలో రోడ్లు, రైల్వే కనెక్టివిటీ విస్తరణకు ప్రాధాన్యం ఇస్తున్నామని పేర్కొన్నారు. దాదాపు 500 కిలోమీటర్లకు పైగా రహదారి అభివృద్ధి పనులు వివిధ దశల్లో కొనసాగుతున్నాయని, వీటి కోసం రూ.18 వేల కోట్లకు పైగా వ్యయం ప్రతిపాదించబడిందని వెల్లడించారు.ఈ ప్రాజెక్టులు పూర్తయితే కడప నుంచి బెంగళూరు, హైదరాబాద్, చెన్నై వంటి ప్రధాన నగరాలకు ప్రయాణ సమయం గణనీయంగా తగ్గుతుందని చెప్పారు. మెరుగైన రవాణా సదుపాయాలతో పెట్టుబడులు, పరిశ్రమలు, వాణిజ్య కార్యకలాపాలు మరింత వేగవంతమవుతాయని కలెక్టర్ తెలిపారు విద్య, ఉపాధి,మౌలిక వసతులు, ఇంధన రంగాల్లో ప్రభుత్వం చేపడుతున్న కార్యక్రమాల ద్వారా కడప జిల్లాను రాష్ట్రంలోనే అభివృద్ధి చెందిన జిల్లాగా తీర్చిదిద్దేందుకు కృషి చేస్తున్నట్లు కలెక్టర్ తెలిపారు.

# రెండేళ్ల విజయోత్సవాలు కాదు.. అబద్ధాలు, మోసాల ఉత్సవాలు

**● కూటమి ప్రభుత్వంపై సత్య సాయినాథ్ శర్మ విమర్శలు**



**ప్రొద్దుటూరు స్టాఫ్ రిపోర్టర్ మన జనప్రగతి జూన్ 18:–**రాష్ట్రంలో కూటమి ప్రభుత్వం రెండేళ్ల పాలనలో ప్రజలకు అబద్ధాలు, మోసాలు, హామీల విస్మరణ తప్ప మరేమీ అందించలేదని వైఎస్సార్‌సీపీ రాష్ట్ర ఎస్ఈసీ సభ్యులు కాశీభట్ల సత్య సాయినాథ్ శర్మ విమర్శించారు. గురువారం కమలాపురంలో విలేకరులతో మాట్లాడుతూ కూటమి ప్రభుత్వం నిర్వహిస్తున్న రెండేళ్ల విజయోత్సవాలను ప్రజలను మభ్యపెట్టే కార్యక్రమంగా అభివర్ణించారు. ఎన్నికల సమయంలో ఇచ్చిన హామీలను అమలు చేయడంలో విఫలమైన ప్రభుత్వం ఏ విజయాలు సాధించిందని ఉత్సవాలు నిర్వహిస్తోందని ప్రశ్నించారు. కడపలో నిర్వహించిన రెండేళ్ల విజయోత్సవ సభ ప్రభుత్వ కార్యక్రమమా లేక ప్రైవేట్ ఈవెంటా అనే అనుమానం కలుగుతోందన్నారు. ప్రభుత్వ కార్యక్రమం అయితే వేదికపై అధికార హోదాలు లేని కూటమి నాయకులు ఎలా ముఖ్య అతిథుల స్థానాల్లో కూర్చున్నారని ప్రశ్నించారు. సభ నిర్వహణలో అధికార యంత్రాంగాన్ని పార్టీ కార్యక్రమాలకు వినియోగించారని ఆరోపించారు. వాహనాల పార్కింగ్ వద్ద రెవెన్యూ అధికారులను కాపలాదారులుగా, సాధారణ గ్యాలరీలలో కార్యకర్తలను కూర్చోబెట్టేందుకు తహసీల్దార్లు, డిప్యూటీ తహసీల్దార్లను నియమించడం పరిపాలనా వ్యవస్థ దిగజారిన స్థితికి నిదర్శనమన్నారు. కడప రెవెన్యూ డివిజన్ పరిధిలోని 26 మంది రెవెన్యూ అధికారులను కార్యక్రమ పర్యవేక్షణకు నియమించడం ద్వారా అధికార యంత్రాంగాన్ని పాలకులు తమ అవసరాలకు వాడుకుంటున్నారని విమర్శించారు. రాష్ట్రానికి సంపద సృష్టిస్తామని చెప్పిన ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు ఇప్పటివరకు ఆ దిశగా ఫలితాలు చూపలేదని, మరోవైపు నిత్యావసర వస్తువుల ధరలు పెరిగి ప్రజలపై భారం మోపారని పేర్కొన్నారు. ఇలాంటి పరిస్థితుల్లో విజయోత్సవాలు నిర్వహించడం ప్రజలను మోసం చేయడమేనని అన్నారు. కూటమి నాయకులు, ఉన్నతాధికారులు ఎంతగా ప్రయత్నించినప్పటికీ ప్రజలు ఈ సభల పట్ల పెద్దగా ఆసక్తి చూపకపోవడం ప్రభుత్వంపై ప్రజల్లో ఉన్న విశ్వాస స్థాయిని తెలియజేస్తోందన్నారు. గతంలో ముఖ్యమంత్రి లేదా ప్రధానమంత్రి సభలకు మాత్రమే అధికార యంత్రాంగం ఈ స్థాయిలో వినియోగించేవారని, సాధారణ రాజకీయ సభలకు అధికారులను ఉపయోగించడం దురదృష్టకరమని ఆయన వ్యాఖ్యానించారు.

# జిల్లాలో నేరాల నియంత్రణలో గణనీయ పురోగతి

**శాంతిభద్రతల పరిరక్షణలో నాయకుల, ప్రజల సహకారం అభినందనీయం:**
**జిల్లా ఎస్పీ షెల్కే నచికేత్ విశ్వనాథ్**


**కడప టౌన్ మన జనప్రగతి జూన్ 18:–** గత రెండేళ్ల కూటమి ప్రభుత్వ పాలనలో వైఎస్ఆర్ కడప జిల్లాలో అభివృద్ధి, సంక్షేమ కార్యక్రమాలతో పాటు శాంతిభద్రతల పరిరక్షణలోనూ గణనీయమైన పురోగతి సాధించామని జిల్లా పోలీసు సూపరింటెండెంట్ షెల్కే నచికేత్ విశ్వనాథ్ తెలిపారు.ఎన్డీఏ కూటమి ప్రభుత్వం అధికారంలోకి వచ్చి రెండేళ్లు పూర్తయిన సందర్భంగా.. గురువారం కడప నగరంలోని పుత్తా ఎస్టేట్ లో ఘనంగా ప్రారంభం అయిన “రాష్ట్రంలో రెండేళ్ల నమ్మకం – అభివృద్ధి – సంక్షేమం“ విజయోత్సవ సభలో జిల్లా ఎస్పీ ప్రసంగించారు. ఈ సందర్భంగా ఎస్ పి మాట్లాడుతూ.. జిల్లాలో నేరాల నియంత్రణకు పోలీసులు సాంకేతిక పరిజ్ఞానాన్ని వినియోగిస్తూ సమర్థవంతమైన చర్యలు చేపట్టడంతో పలు రకాల నేరాల శాతం తగ్గుముఖం పట్టిందన్నారు.ప్రజల భద్రతకు అత్యంత ప్రాధాన్యత ఇస్తూ పోలీసు శాఖ నిరంతరం అప్రమత్తంగా పనిచేస్తోందని పేర్కొన్నారు.జిల్లాలో శాంతిభద్రతల నిర్వహణలో ప్రజాప్రతినిధులు, అధికారులు,పోలీసు యంత్రాంగం మధ్య సత్సంబంధాలు నెలకొనడం వల్ల పరిపాలన మరింత సమర్థవంతంగా సాగుతోందన్నారు. రాజకీయ భేదాలకు అతీతంగా ప్రజల సంక్షేమం, భద్రతే లక్ష్యంగా అన్ని శాఖలు సమన్వయంతో



పనిచేస్తున్నాయనన్నారు. మహిళల భద్రతకు ప్రత్యేక చర్యలు చేపట్టామని, మహిళా హెల్ప్‌డెస్క్‌లు, షీ టీమ్స్, సైబర్ అవగాహన కార్యక్రమాల ద్వారా రక్షణ చర్యలను మరింత బలోపేతం చేశామని ఎస్పీ తెలిపారు.బాలల రక్షణ, మహిళలపై నేరాల నివారణ, సైబర్ నేరాల నియంత్రణకు ప్రత్యేక దృష్టి సారిస్తున్నామని పేర్కొన్నారు.సైబర్ నేరాలపై ప్రజల్లో అవగాహన పెంచేందుకు జిల్లావ్యాప్తంగా ప్రత్యేక కార్యక్రమాలు నిర్వహిస్తున్నామని, ఆన్‌లైన్ మోసాల బారిన పడకుండా ప్రజలు అప్రమత్తంగా ఉండాలని సూచించారు. ప్రజల నుంచి వచ్చే ఫిర్యాదులపై త్వరితగతిన స్పందిస్తూ బాధితులకు న్యాయం చేయడానికి కృషి చేస్తున్నామని చెప్పారు.అక్రమ మద్యం, గంజాయి, మాదక ద్రవ్యాల రవాణా, విక్రయాలపై నిరంతర నిఘా కొనసాగుతోందని, నేరాలకు పాల్పడే వారిపై కఠిన చర్యలు తీసుకుంటున్నామని తెలిపారు.రౌడీషీటర్లు, హిస్టరీషీటర్ల కదలికలపై ప్రత్యేక పర్యవేక్షణ కొనసాగుతోందన్నారు.రోడ్డు ప్రమాదాల నివారణకు ట్రాఫిక్ అవగాహన కార్యక్రమాలు చేపట్టడంతో పాటు ప్రమాదకర ప్రాంతాలను గుర్తించి తగిన చర్యలు తీసుకుంటున్నామని ఎస్పీ వివరించారు. ప్రజలకు సురక్షిత వాతావరణం కల్పించడమే పోలీసు శాఖ ప్రధాన లక్ష్యమని చెప్పారు.జిల్లాలో శాంతి, సామరస్య వాతావరణం కొనసాగేందుకు ప్రజలు పోలీసు శాఖకు అందిస్తున్న సహకారం అభినందనీయమని పేర్కొన్న ఎస్పీ, భవిష్యత్తులో కూడా ప్రజల భాగస్వామ్యంతో మరింత మెరుగైన పోలీసింగ్ అందించేందుకు కట్టుబడి ఉన్నామని తెలిపారు.

# స్వర్ణముఖి నది ప్రమాద బాధిత కుటుంబాలకు సీఎం రిలీఫ్ ఫండ్ చెక్కుల పంపిణీ

**తిరుపతి మన జనప్రగతి జూన్ 18 :–** స్వర్ణముఖి నది ప్రమాదంలో మృతి చెందిన నలుగురు బాలుర కుటుంబాలకు ముఖ్యమంత్రి సహాయ నిధి (సీఎం రిలీఫ్ ఫండ్) నుంచి మంజూరైన పరిహారం చెక్కులను జిల్లా కలెక్టర్ డా. ఎస్. వెంకటేశ్వర్, చంద్రగిరి ఎమ్మెల్యే పులివర్తి నానితో కలిసి గురువారం పంపిణీ చేశారు.2025 అక్టోబర్‌లో ముంతా తుపాన్ ప్రభావంతో తిరుపతి రూరల్ మండలం వేదాంతపురం సమీపంలోని స్వర్ణముఖి నదిలో జరిగిన ప్రమాదంలో ఎన్. తేజ, ఎన్. బాలు, ఎం. ప్రకాష్, టి. మునిచంద్ర మృతి చెందారు. బాధిత కుటుంబాలకు ఒక్కొక్కరికి రూ.2 లక్షల చొప్పున ఆర్థిక సహాయం మంజూరు చేయగా, మిగిలిన రూ.3.50 లక్షల పరిహారం చెక్కులను నేడు అందజేశారు.ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ బాధిత కుటుంబాల నష్టాన్ని పూడ్చలేమని, కష్టకాలంలో ప్రభుత్వం అండగా నిలుస్తుందని తెలిపారు. ఎమ్మెల్యే పులివర్తి నాని మాట్లాడుతూ బాధిత కుటుంబాలకు అవసరమైన సహాయం అందించేందుకు ప్రభుత్వం కట్టుబడి ఉందన్నారు. కార్యక్రమంలో తహశిల్దార్ జనార్ధన్, బాధిత కుటుంబ సభ్యులు పాల్గొన్నారు.



PRINTER, PUBLISHER AND OWNED BY **YADATI VIVEKANANDA REDDY YADAV**, AND PRINTED AT M/S GOKUL PUBLICATIONS, # 4-10-19, Ambakapalli Road, Pulivendula - 516390, Ysr/ Kadapa District, (Andhra Pradesh), PUBLISHED AT # 4-10-19, Ambakapalli Road, Pulivendula - 516390, Ysr/ Kadapa District, (Andhra Pradesh), Editor : YADATI VIVEKANANDA REDDY YADAV, E-Mail :manajanapragathi@gmail.com, Cell : 8125555507 RNI No : - APTEL/2021/80174